
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :56 | ఖమ్మం | శనివారం, ఏప్రిల్ 13, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# మంత్రుల ఆదేశాలు బేఖాతారు...?

వివరాలు 2లో..

సర్కారు వేతనం..ఏ.. ప్రైవేట్ వైద్య సేవలు..
మేమింతే చేస్తాం.. మాకు చెప్పేది ఎవరు..?
సమయపాలనలో తిరుమలయపాలెం ప్రభుత్వ వైద్యుల ఇష్టారాజ్యం...?
పేషంట్ల ఓపి సేవలు కనిష్టమే కదా అని నిర్ణీత సమయానికంటే ముందే పలాయానం చిత్తగిస్తున్న ప్రభుత్వ వైద్యులు..?

సీకే న్యూస్ హైదరాబాద్ : రోగులకు మెరుగైన వైద్యం అందించి తెలంగాణలోనే ఆరోగ్య రాష్ట్రంగా ముందుంచాలని మంత్రులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ మేమింతే ఉంటాం..?. ఇలాగే చేస్తాం.?. ఎన్ని ప్రభుత్వాలు చూడలేదు...? ఎంతమంది మంత్రులని చూడలేదు..? మాకు వాళ్ళు చెప్పేది ఏంటి...అన్నట్టు.. ఏకపక్ష ధోరణితో... నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వస్తున్న కొంతమంది ప్రభుత్వ వైద్యాధికారుల తీరుపై సికే న్యూస్ ప్రత్యేక కథనం అందిస్తోంది.. ఈ మధ్య కాలంలో స్థానిక మంత్రి రెండు ధపాలు తనిఖీలు చేసిన ఆ వైద్యుల తంతు మారలేదు కాగా మంత్రుల ఆదేశాలను




## నార్కో అనాలసిస్‌కు నేను సిద్ధం...
## రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి సిద్ధమా?

ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ సవాల్



- రేవంత్ రెడ్డి తన మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేయలేదని పరీక్షలకు సిద్ధమా? అని సవాల్
- బీజేపీలోకి జంప్ అవుతారనే తన ఆరోపణలపై రేవంత్ రెడ్డి స్పందించడం లేదని వ్యాఖ్య
- బీజేపీని గెలిపించేందుకు కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందని ఆరోపణ

సీకే న్యూస్ హైదరాబాద్ :ఫోన్ ట్యాపింగ్ కేసులో తాను లైడిటెక్టర్ పరీక్షలకు, నార్కో అనాలసిస్‌కు సిద్ధమని, ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మరి రేవంత్ రెడ్డి కూడా తన మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేయలేదని నార్కో అనాలసిస్‌కు సిద్ధమా? పెగాసిస్‌పై కిషన్ రెడ్డి సిద్ధమా? అని సవాల్ చేశారు. వారు కూడా వస్తానంటే తాను దేనికైనా రెడీ అన్నారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లను ట్యాప్ చేయలేదని రేవంత్ రెడ్డి లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమేనా? అని నిలదీశారు. జాతీయ భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ అవసరమని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గతంలోనే చెప్పారని గుర్తు చేశారు. 2010లో దిగ్విజయ్ సింగ్, శరద్ పవార్, ప్రకాశ్ కారత్ ఫోన్లను నాటి యూపీఏ ప్రభుత్వం ట్యాప్ చేసిందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కూడా తమ ఫోన్లను కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం ట్యాప్ చేసిందని

వివరాలు 2లో..



## డియర్ వైసీపీ... ఇది మీ సీఎంకు కూడా వర్తిస్తుంది

- విజయవాడ ఎయిర్ పోర్టులో పేపర్ చూస్తున్న ఫొటో పంచుకున్న పవన్
- ఇది మోదీ హామీ... అవినీతిపరులు జైలుకే అంటూ ఆ పేపర్లో హెడ్డింగ్
- ఈ హెడ్ లైన్ నా దృష్టిని ఆకర్షించింది అంటూ పవన్ వ్యాఖ్యలుః

సీకే న్యూస్ హైదరాబాద్ : జనసేనాని పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టు పెట్టారు. ఓ ఆంగ్ల దినపత్రికను చూస్తున్నప్పటి ఫొటో పంచుకున్నా రు. ఆ పేపర్లో మోదీ స్పీచ్ తాలూకు బ్యానర్ ఐటమ్ ఉంది. 'ఇది మోదీ హామీ... అవినీతికి పాల్పడిన వారు జైలుకే' అన్నది

వివరాలు 2లో..

## బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారు

- తెలంగాణ ఏర్పాటును ప్రధాని నరేంద్రమోదీ అవమానించారన్న మంత్రి
- బీజేపీ భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తోందని ఆరోపణ
- బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం



వివరాలు 2లో..

# రాహుల్ తోనే సమస్యల పరిష్కారం

## మీలో ఒకడిగానే వంశీ ఉంటడు
## మహిళల అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళిక
## యువతను బీజేపీ మోసం చేసింది



సీకే న్యూస్ హైదరాబాద్ : పెద్దపల్లి కాంగ్రెస్? ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ వైట్ పేపర్? లాంటోడని మంత్రి శ్రీధర్? బాబు అన్నారు. ఇవాళ పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని బెల్లంపల్లిలో నిర్వహించారు. ఈ మీటింగ్?కు హాజరైన మంత్రి శ్రీధర్? బాబు మాట్లాడుతూ బెల్లంపల్లిలో వినోద్?ను ఎమ్మెల్యేగా గెలిపించినట్లే వంశీని భారీ మెజారిటీతో ఎంపీఆ గెలిపించాలన్నారు. ఎంపీ మనోడైతేనే కేంద్రం నుంచి నిధులు ఎక్కువ వస్తాయన్నారు. పెద్దపల్లిని డెవలప్? చేయాలనే లక్ష్యంతో వంశీ ఉన్నారన్నారు. యువకుడు. ఆలోచనాపరుడైన వంశీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కాకా వెంకటస్వామి కృషితోనే ప్రాణహిత

వివరాలు 2లో..

## చంద్రబాబు నివాసంలో ముగిసిన ఎన్డీయే నేతల సమావేశం...

- ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో ఈ మధ్యాహ్నం కీలకసమావేశం
- హాజరైన పవన్, పురందేశ్వరి, అరుణ్ సింగ్, సిద్ధార్థ్ నాథ్ సింగ్
- రెండు గంటల పాటు సాగిన సమావేశం



వివరాలు 2లో..



## జగన్ సొంత చిన్నాన్నకే న్యాయం చేయకపోతే, ఇంకెవరికి న్యాయం చేస్తారు?

- పులివెందులలో ఎన్నికల ప్రచారంలో వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు
- చిన్నాన్న వివేకా హత్య జరిగి ఐదేళ్లయినా హంతకులకు శిక్ష పడలేదని మండిపాటు
- అవినాశ్‌రెడ్డి నిందితుడని సీబీఐ చెబుతోందన్న ఏపీ పీసీసీ చీఫ్
- జగన్ తన అధికారాన్ని అడ్డేసి మరీ హంతకులను రక్షిస్తున్నారంటూ ఆరోపణ
- రాఘుడికి లక్ష్మణుడు ఎలాగో.. వైఎస్ఆర్‌కు వివేకా అలాంటి వారనన్న షర్మిల

వివరాలు 2లో..

## ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు చేపట్టాలి

ధాన్యం కొనుగోలు, నీటి సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్

- ధాన్యం కొనుగోలు, నీటి సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

వివరాలు 2లో..

- కృత్రిమ నీటి కొరతను సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై నిఘా పెట్టాలని సూచన
- ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి



సీకే న్యూస్ హైదరాబాద్ :ధాన్యం కొనుగోలు అంశం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ధాన్యం కొనుగోలు, పలుప్రాంతాల్లో నీటి సరఫరా ఇబ్బందులు తన దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. కృత్రిమ నీటి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఉద్దేశ్యపూర్వకంగా గేటెడ్ కమ్యూనిటీలకు ఎక్కువ నీరు, బస్తీలకు తక్కువ నీటిని విడుదల చేసే సిబ్బందిపై నిఘా పెట్టాలన్నారు. అలాగే ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై

# మంత్రుల ఆదేశాలు బేఖాతారు..?

- మొదటి పేజి తరువాయి

సైతం బేఖాతారు చేస్తూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారులు, వైద్యులు సమయపాలనలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. సర్కారు జీతంతో టైమ్ పాస్ ఉద్యోగాలను నిర్వహిస్తూ..తమ సొంత ప్రైవేట్ ఆస్పత్రుల కార్పొరేట్ వైద్య సేవలపై వున్న మక్కువతో సర్కారు సేవలకు స్పీడ్ బ్రేకులు వేస్తూ...తమ ప్రైవేటు వైద్యసేవలను సై .. అంటూ....ప్రైవేట్ వైద్యానికి ఎక్కువ ఆసక్తిని చూపుతూన్నారు నిర్లక్ష్యపు నిబద్ధతపై కొరడా ఝులిపించాలని తిరుమలయపాలెం ప్రజలు మంత్రులను కోరుతున్నారు .

నిరుపేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన సర్కారు వైద్యులు.. సర్కారు ఇస్తున్న జీతభత్యాలతో నిరు పేద రోగులకు వైద్యం అందించకుండా కాసులు గుమ్మరించే తమ ప్రైవేటు కార్పొరేట్ వైద్యశాలల సేవల్లో తరించాలనే కోణంతోనే ప్రభుత్వ వైద్య సేవలకు పంగనామాలు పెట్టి ప్రభుత్వ విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ వైద్యులు వైద్యాధికారులు ప్రైవేట్ వైద్యశాలలో తమ ప్రైవేట్ వైద్యం చేసుకునేందుకు వెళ్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.. ఓవైపు సర్కారు సొమ్ము తీసుకుంటూ మరోవైపు ప్రైవేట్ లో తమ వ్యాపారాలను యదేచ్ఛగా కొనసాగించుకుంటూ వస్తున్న వారిపై ఇద్దరు మంత్రులు ఒక డిప్యూటీ సీఎం దృష్టిసారించి



ఇలాంటి వైద్యుల పనితీరును చెక్ పెట్టాలని, అదేవిధంగా జిల్లా కలెక్టర్ దృష్టిసారించి ప్రజా వైద్యశాలలను రౌండ్ ద క్లాక్ విభాగంలో పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని తిరమలయపాలెం మండల ప్రజలు కోరుకుంటున్నారు

## వరంగల్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించిన కేసీఆర్

వరంగల్ లోక్ సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిని పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. మారేపల్లి సుధీర్ కుమార్ పేరును కేసీఆర్ ప్రకటించారు. సుధీర్ కుమార్ ప్రస్తుతం హన్మకొండ జెడ్పీ చైర్మన్‌గా ఉన్నారు. వరంగల్ లోక్ సభ నియోజకవర్గ నాయకులతో సుదీర్ఘ భేటీ అనంతరం కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. వరంగల్ లోక్ సభ సీటును డాక్టర్ రాజయ్యకు ఇస్తారనే ప్రచారం సాగింది. ఆయనకు కేసీఆర్ నుంచి పిలుపు కూడా వచ్చింది. కానీ నాయకులతో చర్చించిన అనంతరం కేసీఆర్ సుధీర్ కుమార్ పేరును ప్రకటించారు. వరంగల్ లోక్ సభ నియోజకవర్గం, జిల్లా నేతలతో కేసీఆర్ తన ఫామ్ హౌస్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తదితరులు హాజరయ్యారు. అసెంబ్లీ ఫలితాల తర్వాత రాజయ్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఈరోజు కేసీఆర్ పిలుపుతో సమావేశానికి హాజరయ్యారు. చివరి నిమిషం వరకు అభ్యర్థి ప్రకటనపై సస్పెన్స్ కొనసాగింది. రాజయ్య కూడా టిక్కెట్?పై ఆశలు పెట్టుకున్నారు.

**ఎవరీ సుధీర్ కుమార్?**

హన్మకొండ జిల్లా వాసి, మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడుగా, అధినేతతో కలిసి పనిచేస్తున్న సుధీర్ కుమార్ ను సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహా సూచనల మేరకు కేసీఆర్... సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించారు.

# చంద్రబాబు నివాసంలో ముగిసిన ఎన్డీయే నేతల సమావేశం...

:ఉండవల్లిలోని టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో ఇవాళ ఎన్డీయే నేతలు సమావేశమైన సంగతి తెలిసిందే. రెండు గంటల పాటు సాగిన ఈ సమావేశం ముగిసింది. ఈ కీలక భేటీలో చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, బీజేపీ అగ్రనేత సిద్ధార్థ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. మూడు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో, ప్రచార తీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై నేతలు చర్చించారు. అంతేకాదు, కూటమి అభ్యర్థులు పరస్పర మార్పు కోరుకుంటున్న వివిధ స్థానాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక ప్రధాని నరేంద్ర మోదీ ఏపీలో పాల్గొనే బహిరంగ సభల నిర్వహణపై ఈ సమావేశంలో సమీక్షించారు. బూత్, అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పరిధిలో కూటమి నేతల సమావేశాలు జరపాలని నిర్ణయించారు. ప్రచారం, ఎన్నికల నిర్వహణ పరిశీలనకు కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మూడు పార్టీలు కలిసి ముందుకు పోయేలా ప్రచార వ్యూహం రూపకల్పనకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ముఖ్యంగా, ఓట్ల బదిలీపై క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించేలా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ఎన్డీయే నేతలు చర్చించారు. గోదావరి జిల్లాల్లో కూటమి సభలు విజయవంతం కావడం పట్ల నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనన్ని ఎక్కువ చోట్ల ఉమ్మడి సభలు నిర్వహించాలని నిర్ణయించారు.

కూటమి తరఫున ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ ప్రచారంలో పాల్గొనేలా ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. 160కి పైగా అసెంబ్లీ స్థానాలు, 25 లోక్ సభ స్థానాలు సాధించడమే లక్ష్యంగా ప్రచారం చేయాలని నిర్ణయించారు.

ఇక, తాజాగా కలకలం రేపిన ఫోన్ ట్యాపింగ్ అంశం, రాష్ట్రంలో కొందరు ఉన్నతాధికారుల వైఖరి, తదితర అంశాలపైనా కూటమి నేతలు చర్చించారు. ప్రభుత్వ అధికార దుర్వినియోగంపై ఎప్పటికప్పుడు ఈసీకి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.

## ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు చేపట్టాలి

- మొదటి పేజి తరువాయి

నిఘా పెట్టాలన్నారు. ఎంఎస్‌పీ (కనీస మద్దతు ధర) కంటే తక్కువకు కొనుగోలు చేయవద్దని ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలన్నారు. వారికి కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా సాగేలా చూడాలన్నారు.

కొన్నిచోట్ల తేమ ఎక్కువగా ఉందని వ్యాపారులు, మిల్లర్లు ధరల్లో కోత పెడుతున్నారని.. తమ దృష్టికి వచ్చిందన్నారు. కాబట్టి రైతులు కూడా ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని సూచించారు. కల్లాల నుంచి నేరుగా మార్కెట్‌కు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని... కాబట్టి ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డులోనే తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మార్కెట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

తాగునీటి సరఫరా కోసం ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల సమయం కావడంతో ఉద్దేశ్యపూర్వకంగా వచ్చే ఫిర్యాదులపై దృష్టి సారించాలన్నారు. అన్ని పట్టణాలు, నగరాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. ఎండాకాలం దృష్ట్యా నీటి సరఫరాపై దృష్టి సారించాలన్నారు. ఫిర్యాదులు వస్తే తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలన్నారు.

# నార్కో అనాలసిస్‌కు నేను సిద్ధం... రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి సిద్ధమా?

- మొదటి పేజి తరువాయి

పొన్నం ప్రభాకర్, వివేక్‌లు ఆరోపించారని గుర్తు చేశారు. కిరణ్ కుమార్ రెడ్డిపై శంకర్ రావు ఫిర్యాదు చేశారన్నారు. కానీ చట్టవ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్ చేస్తే మాత్రం వారు శిక్షార్హులే అన్నారు.

**ఎక్కడైనా, ఎప్పుడైనా నేను సిద్ధం**

ఫోన్ ట్యాపింగ్ విషయంలో కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డితో ఎక్కడ చర్చ పెట్టినా తాను సిద్ధమే అన్నారు. నేనేదో బెదిరించానని వారు ఆరోపణలు చేస్తున్నారని... వారికి చిత్తశుద్ధి ఉంటే తనలా లైడిటెక్టర్ పరీక్షలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సవాల్ చేశారు. తాను లైడిటెక్టర్ లేదా నార్కో అనాలసిస్ దేనికైనా... ఎప్పుడైనా... ఎక్కడైనా రెడీ అన్నారు. తాను కడిగిన ముత్యంలా బయటకు వస్తానన్నారు. కానీ వారు కూడా తన సవాల్‌కు ముందుకు రావాలన్నారు. మేం బురదజల్లుతాం... మీరు మాత్రమే నిప్పుల్లో దూకండి అంటే ఎలా... వారు వస్తే తానూ సిద్ధమన్నారు. వారిలా తాను కూడా ఆరోపణలు చేస్తున్నానని.. రేవంత్ రెడ్డి తన మంత్రుల ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని, కిషన్ రెడ్డి పెగాసిస్ ద్వారా ట్యాపింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు.

**అలా చేస్తే టీవీ9, రేవంత్ రెడ్డిపై కూడా పరువునష్టం దావా వేస్తా**

గతంలో గోకుల్ చాట్ వంటి టెర్రరిస్ట్ దాడులు జరిగాయని... కానీ తమ ప్రభుత్వం వచ్చాక అలాంటివి జరగలేదన్నారు. ఇలాంటి సందర్భాల్లో ఫోన్ ట్యాపింగ్ అవసరమని అభిప్రాయపడ్డారు. కానీ అధికార దుర్వినియోగం చేస్తే మాత్రం కచ్చితంగా శిక్షార్హులే అన్నారు. అలాంటి వారిని విచారించి జైల్లో వేయాలన్నారు. తనపై చేసిన ఆరోపణలకు గాను మంత్రి కొండా సురేఖ తదితరులకు నోటీసులు ఇచ్చానని.. అలాంటి వీడియోను ప్లే చేస్తే తాను టీవీ9 ఛానల్‌కు కూడా నోటీసులు పంపిస్తానని హెచ్చరించారు. తనను రేవంత్ రెడ్డి అన్నా... ఆయన పైనా పరువునష్టం దావా వేస్తానన్నారు. ఆధారాలు లేకుండా మాట్లాడుతానంటే ఎలా? అని ధ్వజమెత్తారు. పరీక్షలకు వారు వస్తే నీతిమంతులు ఎవరో తేలిపోతుందన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి బ్రదర్స్ అని ఎద్దేవా చేశారు.

**రేవంత్ రెడ్డి బీజేపీలోకి జంప్ అవుతారు**

ప్రధాని మోదీని బడేబాయ్ అని రేవంత్ రెడ్డి అంటే రాహుల్ గాంధీ చౌకీదార్ దొంగ అంటారని, కవిత అరెస్టును రేవంత్ సమర్థిస్తే, కేజ్రీవాల్ అరెస్టును రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తున్నారని, రేవంత్ రెడ్డి గుజరాత్ మోడల్ అంటే, రాహుల్ గాంధీ ఫేక్ మోడల్ అంటారని కేటీఆర్ అన్నారు. అసలు రేవంత్ రెడ్డి... రాహుల్ గాంధీ పార్టీలో ఉన్నారా? మోదీ పార్టీలో ఉన్నారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల తర్వాత బీజేపీలోకి జంప్ అవుతారని జోస్యం చెప్పారు. తాను మాట్లాడే ప్రతి అంశంపై మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి.. బీజేపీలోకి వెళతారు అంటే మాత్రం స్పందించడం లేదన్నారు.

**కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను నిలబెట్టింది**

రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు ఓటుకు నోటు కేసును సీబీఐకి అప్పగించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసిందని గుర్తు చేశారు. మరి ఇప్పుడు ఏమయిందని ప్రశ్నించారు. బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ ఇక్కడ డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందని విమర్శించారు. దానం నాగేందర్‌కు కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చి పదిహేను రోజులు అవుతున్నప్పటికీ ఇప్పటి వరకు ప్రచారం ప్రారంభించలేదన్నారు. అయినా తాము 9 స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

దేశంలో బీజేపీకి లేదా కాంగ్రెస్ పార్టీలకు మెజార్టీ రాదన్నారు. అందుకే తాము 9 నుంచి 12 స్థానాలు గెలిస్తే ఉపయోగం ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజలు తమ గొంతును ఢిల్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ-బీఆర్ఎస్ మధ్య ఎలాంటి సంబంధాలు లేవన్నారు. బీజేపీ కీలక నేతలను ఓడించిందే తాము అన్నారు.

తెలంగాణలో కొరుకుడుపడని కొయ్య కేసీఆర్ అని బీజేపీకి అర్థమైందన్నారు. బీజేపీ తీరు ఉంటే బీజేపీతో ఉండు లేదంటే ఈడీ, సీబీఐ కేసులు అన్న విధంగా ఉందని మండిపడ్డారు. తాము మాత్రం అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి ప్రతీకార చర్యలకు పాల్పడలేదన్నారు.

## డియర్ వైసీపీ... ఇది మీ సీఎంకు కూడా వర్తిస్తుంది

- మొదటి పేజి తరువాయి

ఆ పేపర్లోని కథనం శీర్షిక. దీనిపై పవన్ స్పందిస్తూ... "విజయవాడ ఎయిర్ పోర్టులో విమానం కోసం వేచిచూస్తుండగా ప్రత్యేకించి ఈ హెడ్ లైన్ నా దృష్టిని ఆకర్షించింది. అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామంటూ గౌరవనీయ ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ప్రియమైన వైసీపీ... ఇది మీ సీఎంకు కూడా వర్తిస్తుంది. అయితే నా ప్రశ్న ఏంటంటే... అది ఎన్నికలకు ముందు జరుగుతుందా, లేక ఎన్నికలు అయిపోయాక జరుగుతుందా? వైసీపీ సర్కారును సాగనంపి, బీజేపీ-టీడీపీ-జనసేనతో కూడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు ఏపీ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు" అంటూ పవన్ ట్వీట్ చేశారు.

## జగన్ సొంత చిన్నాన్నకే న్యాయం చేయకపోతే, ఇంకెవరికి న్యాయం చేస్తారు?

పులివెందులలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. "చిన్నాన్న వివేకాను అతి కిరాతకంగా నరకి చంపారు. ఈ హత్య జరిగి ఐదేళ్లు గడిచిపోయాయి. ఇప్పటికీ హత్య చేసిన వారికి శిక్ష పడలేదు. అవినాశ్‌రెడ్డి నిందితుడని సీబీఐ చెబుతోంది. సీఎం జగన్ తన అధికారాన్ని అడ్డేసి మరీ హంతకులను రక్షిస్తున్నారు. సొంత చిన్నాన్నకే న్యాయం చేయకపోతే ఇంకెవరికి న్యాయం చేస్తారు?" అని ఆమె ప్రశ్నించారు. ఈ సందర్భంగా చిన్నాన్న వివేకాపై షర్మిల తన అభిమానాన్ని చాటారు. రాముడికి లక్ష్మణుడు ఎలాగో.. వైఎస్ఆర్‌కు వివేకా అలాంటి వారేనని ఆమె అన్నారు.

## అంబేడ్కర్ మళ్లీ వచ్చినా రాజ్యాంగాన్ని రద్దు చేయలేరు

తమ ప్రభుత్వానికి రాజ్యాంగమే సర్వస్వమని... ఇప్పుడు బాబాసాహెబ్ అంబేడ్కర్ స్వయంగా వచ్చినా రాజ్యాంగాన్ని రద్దు చేయలేరని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ మాట్లాడుతూ... తమ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తోందన్నారు. కాంగ్రెస్ దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలుస్తోందని విమర్శించారు. దేశాన్ని బలహీనపరిచేందుకు విపక్ష ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎమర్జెన్సీ విధించడం ద్వారా అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని నాశనం చేసే ప్రయత్నం చేసిన పార్టీ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. అలాంటి పార్టీ ఇప్పుడు తమపై ఆరోపణలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్షాలు అణునిరాయుధీకరణ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పొరుగున అణ్వాయుధాలు కలిగిన దేశాలు ఉండగా వీటి నిర్మూలన గురించి మాట్లాడుతారా? అని నిలదీశారు. ఎవరి సూచనల మేరకు... ఎవరి ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పని చేస్తుందో చెప్పాలన్నారు.

## ఈ నెల 25న నామినేషన్ వేయనున్న సీఎం జగన్

ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారైంది. ఆయన ఈ నెల 25న పులివెందులలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. సీఎం జగన్ ఏప్రిల్ 24న శ్రీకాకుళంలో బస్సు యాత్ర ముగించుకుని నేరుగా పులివెందుల వెళ్లనున్నారు. నామినేషన్ దాఖలు అనంతరం బహిరంగలో పాల్గొంటారు. కాగా, ఈ నెల 22న సీఎం జగన్ తరఫున ఎంపీ అవినాశ్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నారు. ఇది ముందు జాగ్రత్త కోసమేనని తెలుస్తోంది. జగన్ గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎస్వీ సతీశ్ కుమార్ రెడ్డిపై 90 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో జగన్ గెలుపొందారు. అంతకుముందు, 2014లోనూ సతీశ్ కుమార్ పై జగన్ విజయం సాధించారు. ఈసారి పులివెందులలో సీఎం జగన్ కు ప్రత్యర్థిగా టీడీపీ నుంచి బీటెక్ రవి పోటీలో ఉన్నారు.

## బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారు

బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రధాని నరేంద్రమోదీ అవమానించారన్నారు. విభజన చట్టంలోని హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేదని విమర్శించారు. మోదీ చెప్పిన 'ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు' ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. బీజేపీ భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తోందన్నారు. మోదీ, అమిత్ షా కలిసి దేశంలోని నవరత్న సంస్థలను అమ్మివేశారని ఆరోపించారు. కేంద్రం తెచ్చిన నల్ల సాగుచట్టాలు రైతుల ఆత్మ హత్యలకు కారణమయ్యాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. చేనేతలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు.

## కవితకు మూడ్రోజుల సీబీఐ కస్టడీకి కోర్టు అనుమతి

ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సీబీఐ కస్టడీకి రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు అనుమతి ఇచ్చింది. సీబీఐ ఐదు రోజుల కస్టడీని కోరగా... మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది. రేపటి నుంచి ఈ నెల 15 వరకు సీబీఐ కస్టడీలోకి తీసుకొని కవితను విచారించనుంది.

**కవిత కస్టడీ పిటిషన్‌లో కీలక అంశాలు**

మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ కస్టడీ పిటిషన్ దాఖలు చేసిన సీబీఐ... అందులో కీలక అంశాలు పేర్కొంది. కవితను ఐదు రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని సీబీఐ కోరింది. మద్యం కేసులో కవిత చాలా కీలకమని, ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.100 కోట్లు చెల్లించారని సీబీఐ కస్టడీ పిటిషన్‌లో పేర్కొంది. జాగృతి సంస్థకు శరత్ చంద్రారెడ్డి రూ.80 లక్షల ముడుపులు ఇచ్చారని తెలిపింది. డబ్బుల కోసం శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించినట్లు అందులో పేర్కొంది. సీబీఐ 11 పేజీలతో ఈ కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేసింది.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు





సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఐదవ తరగతిని పూర్తిచేసుకుని ఆరవ తరగతిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థులతో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది.

సందర్భంగా ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ గారు మాట్లాడుతూ 5వ తరగతి నుంచి పై తరగతికి వెళ్తున్నామనే ఒక ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని చదువు పట్ల ఇష్టాన్ని కలిగించే ఒక అంశంగా గ్రాడ్యుయేషన్ డే గురించి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ గారు, డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య గారు, పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ గారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత గారు, ప్రైమరీ ఇన్చార్జులు ఆశా దేవి, రమాదేవి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వారికి అండగా ఉంటా: జయరామ్



ఏప్రిల్ 12 సికె న్యూస్ గుంటకల్ నియోజకవర్గం రిపోర్టర్ (రాజు) వైసీపీ నుంచి టీడీపీ లోకి చేరుతున్న మున్సిపల్ కౌన్సిలర్లకు నాయకులకు అండగా ఉంటామని నియోజకవర్గం కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం అన్నాడు. గుంతకల్ మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు సుధాకర్ ,రవి ,భాస్కర్ , మాజీ కౌన్సిలర్లు గోపి, రవి, తదితరులు టిడిపిలో చేరారు వారికి జయరాం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు.

# న్యాయమూర్తి వెంకటేశ్వరరావు ను మర్యాద పూర్వకంగా కలిసిన జివి రామిరెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి ఈరోజు ఉదయం తెలంగాణ దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ న్యాయమూర్తి మండా వెంకటేశ్వరరావుని భద్రాచలంలోని వారి నివాసంలో పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. న్యాయ మూర్తి మండా వెంకటేశ్వరరావు భద్రాచలంలో ఎవరికి పరిచయం అవసరం లేని సుపరిచిత వ్యక్తి అని అంతేకాకుండా ఆయనకు చిన్నతనం నుంచి కూడా చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ ఉండేది. ఎంతో కష్టపడి చదువుకొని న్యాయమూర్తిగా ఎదిగినందుకు భద్రాచల వాసులందరూ ఎంతగానో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జె.వి.ఆర్, కె.ఓ.సి సింగరేణి సెక్యూరిటీ విధి విధానాలపై ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్ ఆకస్మికతనికి.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ మైన్ మరియు కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ సెక్యూరిటీ పహారా పోస్టులను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రాత్రి,పగలు విధులకు హాజరవుతున్న సెక్యూరిటీ గార్డ్స్ రక్షణతో కూడిన విధులను నిర్వర్తించాలని తద్వారా ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని సూచించారు. ఎండలు విపరీతంగా పెరుగుతున్న వేళ ప్రతి సెక్యూరిటీ చెక్ పోస్ట్ లో మంచినీటి సదుపాయం ఉండేలా చూడాలని జె.వి.ఆర్ ఓ.సి సీనియర్ ఇన్స్పెక్టర్ అజముద్దీన్ ను ఆదేశించారు. ద్విచక్ర వాహనంపై విధులకు హాజరవుతున్న సెక్యూరిటీ గార్డ్స్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ జమిందార్ దేవదానం, విజేందర్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్ జోసెఫ్, సుభాని ప్రైవేట్ సెక్యూరిటీ కండె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కుంజా బొజ్జి జీవితం నేటితరానికి ఆదర్శం..

- పదవికే వన్నెతెచ్చిన మార్క్సిస్టు నేత కుంజా బొజ్జి..
- మతోన్మాద బిజెపిని ఓడించడమే బొజ్జికి మనమిచ్చే నివాళి.
- కుంజ బొజ్జి తృతీయ వర్ధంతి సభలో నాయకుల ఉద్ఘాటన.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,

మార్క్సిస్టు విలువలకు కట్టుబడి నమ్మిన సిద్ధాంతం కోసం, ఎర్రజెండా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత నేత కామ్రేడ్ కుంజ బొజ్జి జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మూడు పర్యాయాలు శాసనసభ్యుడిగా భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించి ఎమ్మెల్యే పదవికే వన్నెతెచ్చిన మార్క్సిస్టు నేత కామ్రేడ్ కుంజా బొజ్జి అని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో గిరిజన ప్రజా నీకంతో మమేకమై వారి సమస్యలపై పార్లమెంటరీ రంగంలోనూ, ప్రజా జీవితం లోనూ అనేక పోరాటాలు నిర్వహించిన ఏజెన్సీ ముద్దుబిడ్డ కామ్రేడ్ కుంజ బొజ్జి అని అన్నారు. పార్టీ ఎదుర్కొన్న అనేక ప్రతికూల పరిస్థితుల్లో కామ్రేడ్ బొజ్జి మొక్కవోని దీక్షతో పనిచేశారని, కార్యకర్తలను నిలబెట్టుకొని, పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని, ఆయన స్ఫూర్తితో నేడు పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు.

నాటి తెలుగుదేశం పార్టీ కుంజా బుజ్జిని సిపిఎం పార్టీని వీడి తమ పార్టీలో చేరితే ఉన్నతమైన పదవులు ఇస్తామని, డబ్బులు ముట్ట చెబుతామని ప్రలోభ పెట్టిన వారి ప్రలోభాలకు లొంగకుండా తన మార్క్సిస్టు పార్టీ సభ్యత్వంతో మీ పదవులు డబ్బు సరితూగవని, అవి నా కాలిగోటితో సమానమని సమాధానం చెప్పిన మహోన్నత నేత కామ్రేడ్ కుంజా బొజ్జి అని అన్నారు.

నేడు గెలిచిన ప్రజా ప్రతినిధులు స్వార్థం కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం రోజుకో పార్టీ మారుతున్న తీరు చూస్తుంటే సిగ్గేస్తోందని అన్నారు.

కామ్రేడ్ కుంజా బొజ్జి, సిపిఎం ప్రజాప్రతినిధులు ఎర్రయ్య రెడ్డి, సున్నం రాజయ్య, మిడియం బాబురావు ల కృషితో భద్రాచలం అభివృద్ధి సాధ్యమైందని, అధికారంలో ఏ పార్టీ ఉన్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా శాసనసభలో, బయట ప్రజా పోరాటాల ద్వారా నిధులు సాధించి అభివృద్ధి చేశారని అన్నారు. నియోజకవర్గంలో చెరువులు, చెక్ డాములు, రోడ్లు, విద్యుత్తు, త్రాగునీరు, సాగునీరు, విద్యా, వైద్యం అన్ని రంగాలలో నిర్దిష్టమైన అభివృద్ధి సాధించిన ఘనత సిపిఎం ప్రజాప్రతినిధులదేనని గుర్తు చేశారు. సొంతం కోసం, స్వార్థం కోసం పార్టీలు మారి అభివృద్ధి కోసమే అని సూత్రాలు వల్లేవేస్తున్న వారు సిపిఎం పోరాటాలు, ఉద్యమాలను గుర్తు చేసుకోవాలని అన్నారు. భద్రాచలం గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైందని, అభివృద్ధి కోసమే అధికార పార్టీలో చేరామని చెప్పుకునేవారు పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం పట్టణం ముంపుకు గురి కాకుండా కరకట్ట నిర్మాణం చేసి చేసి శాశ్వత పరిష్కారం చూపాలని, భద్రాచలం రామాలయం పట్టణ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని భద్రాచలం కు ఆనుకొని ఉన్న ఐదు పంచాయతీలను భద్రాచలం కు అనుసంధానం చేయాలని అందుకోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేయడం ద్వారా నిబద్ధతను నిరూపించుకోవాలని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతరంగా కృషి చేస్తుందని, అందులో భాగంగా కలిసివచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఇతర శక్తులతో కలిసి రాజకీయాలకతీతంగా కృషి చేస్తామని అన్నారు.

కుంజా బొజ్జి చివరి రోజుల్లో బిజెపి ప్రమాదం గురించి చెప్పారని, దాన్ని నిలువరించడమే మన కర్తవ్యం అని అన్నారని గుర్తు చేశారు.దేశంలో బిజెపి మతోన్మాద పోకడలను అడ్డుకోవాల్సిన బాధ్యత సిపిఎం కార్యకర్తలపై ఉందని, దేశంలో ప్రతిపక్ష పార్టీలను ఈ.డి,సి. బి. ఐ సంస్థలను ప్రయోగించి నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పూనుకుంటుందని , ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు పెట్టి జైలకు పంపుతూ నిర్బంధాలను ప్రయోగిస్తుందని, విమర్శించారు. ఎలక్ట్రోరల్ బాండ్స్ పేరుతో చట్టబద్ధంగా లంచాలు తీసుకుంటూ దేశంలోనే అతిపెద్ద అవినీతికి బిజెపి పాల్పడిందని అన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని, భారతదేశాన్ని మత రాజ్యంగా చేయాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఈ ఆగడాలను అడ్డుకోవాలని అదే కామ్రేడ్ కుంజ బొజ్జికి మనం ఇచ్చే ఘన నివాళి అని మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఇంకా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, కే బ్రహ్మాచారి, పార్టీ సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, బిబిజి తిలక్ తదితరులు మాట్లాడారు.

ముందుగా కుంజా బొజ్జి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, ఎన్ లీలావతి, వై వెంకట రామారావు, ఐలు జిల్లా అధ్యక్షులు ఎం .వి ప్రసాద్ రావు, సీనియర్ నాయకులు ఎం భాస్కరరావు పట్టణ కమిటీ సభ్యులు డి .సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, మందా రమణయ్య, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, ఎం ఝాన్సీ వార్డు కన్వీనర్ దేవగుప్త కనకశ్రీ, శాఖ కార్యదర్శులు కాకా రమణ ,డి రామకృష్ణ, నాగలక్ష్మి, నాయకులు బేగం, బేబి, కుటుంబ సభ్యులు మంగమ్మ, సుబ్బారావు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు..

# నియోజకవర్గంలోని ప్రతి సమస్య పై అవగాహన కలిగి వ్యక్తి పోరిక బలరాం నాయక్.

- మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సేవ చేయాలనే దృఢ సంకల్పం ఉన్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ భద్రాచలం లో సూపర్ బజార్ సెంటర్ నందు మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ప్రజలతో మమేక మవుతూ కేంద్రంలో ఇండియా కూటమి అధికారాన్ని చేపడితే ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న ఐదు న్యాయాలు, అందులో దేశ ప్రజలందరికీ ఉపయోగకరంగా పొందు పరిచినటువంటి అంశాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం కారణము ప్రజలేనని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా నిర్ణయాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తుందని. కాంగ్రెస్ పార్టీ ప్రజాదరణ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మెండుగా ఉండి పార్లమెంట్ అభ్యర్థులుగా మహబూబాబాద్ పార్లమెంట్ అభివృద్ధిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ ని అఖండ మెజారిటీ తో గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల ప్రచారంలో







కాంగ్రెస్ నాయకులు అన్నెం రామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి,కట్ట కళ్యాణి, రూపా దేవి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు..

- కొండిశెట్టి కృష్ణమూర్తి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,భద్రాచలం స్థానిక కేకే ఫంక్షన్ హాలు నందు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అత్యవసర సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సమావేశంలో కొండిశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భద్రాచలం మండలం లో పెట్టే సమావేశంలో మాకు సమాచారం అందించకుండా మాకు ఏ విషయంలో చెప్పకుండా వారు ఏర్పాటు చేసుకున్న ఏజెంట్ల తోని పార్టీ కార్యక్రమాలు నడిపిస్తున్నందున దానికి నిరసనగా మేము శుక్రవారం ముకుమ్మడిగా భిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేశారు. భిఆర్ఎస్ పార్టీ రాజీనామా చేసిన వారు మండల ప్రధాన కార్యదర్శిగా కొండిశెట్టి కృష్ణమూర్తి బీసీ సెల్ మండల అధ్యక్షులు చింతాడి రామకృష్ణ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్ యూత్ మండల అధ్యక్షులు గాడి విజయ్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకట్ అభయాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ తాళ్ల రవికుమార్ డైరెక్టర్ ఒగ్గు రమణ డైరెక్టర్ ఎం వి రమణ, కనకదుర్గమ్మ వారి డైరెక్టర్ పొనుగు పాటి సీత మహిళా మండల అధ్యక్షులు జాస్తి గంగా భారతి మాజీ మహిళా మండల అధ్యక్షులు కేతినేని లలిత మాజీ ఎంపీటీసీ మానే కమల మాజీ ఎంపీటీసీ జ్యోతి మహిళా నాయకులు సాయి కుమారి అనురాధ సత్యవేణి మైథిలి బేబీ శివపార్వతి రమణ సలోమి అన్ని బూత్ కమిటీల ఇన్చార్జిలు మండల కమిటీ ట్రెజరర్ కూ రపాటి ప్రసాద్ రాజు మోటార్ సైకిల్ యూనియన్ ప్రెసిడెంట్ ప్రతి ప్ భాను బార్బర్ యూనియన్ మాజీ అధ్యక్షులు క్రాంతి కుమార్ భద్రాచలం పట్టణంలో ఉన్న 42 పోలింగ్ బూతుల గాను 32 భుత్ ఈ జించార్జీలందరూ ముకుమ్మడు రాజనామ చేశారని తెలిపారు.



# ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి ప్రతిష్ట మహోత్సవాలు.




సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.

స్థానిక జవహర్ నగర్ శ్రీకృష్ణ మందిరాన్ని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయం గా పున ప్రతిష్ట మహోత్సవాలు రెండో రోజు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా ప్రముఖ లక్ష్మీ హయగ్రీవ సహిత లలిత శ్రీ పీఠం వ్యవస్థాపకులు సిద్ధాంతి సుదర్శనం రామ దుర్గా కుమారాచార్యులు ఆధ్వర్యంలో గణపతి పూజ పుణ్యాహవాచనం అగ్ని మదనం, యజ్ఞ పాయసం క్రతువులను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం.

- ఎంపీపీ సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య.



సి కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొందిగుడెం గ్రామం నందు సవలం బాలయ్య – సుశీలమ్మ దంపతుల కుమారుడు చి" సతీష్ – చి"ల"సౌ రాజేశ్వరి ల వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రములు అందించి శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వాపురం మండల ఎంపీపీ ముత్తినేని సుజాత, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య.. ఈ కార్యక్రమంలో.. జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్, గొందిగూడెం మాజీ సర్పంచ్ పాయం భద్రమ్మ, మాజీ సర్పంచ్ కాకా రాములు, గొల్లగూడెం మాజీ సర్పంచ్ పోడియం సుజాత, ఎంపీటీసీలు ఏనిక రవి, కొమరం చిట్టెమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, వీరభద్రారెడ్డి, పాయం సర్వేశ్వరరావు, ఎంహెచ్చి రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ కుమార్, గ్రామస్తులు, అభిమానులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# దక్కిలి మండలం లో దగవోలు, కె. బి.పల్లి

# పాతనలపాడు,చాకలపల్లి నేదురుమల్లి ప్రచార కార్యక్రమం రోడ్



**తిరుపతిజిల్లా-గూడూరు సి కే న్యూస్ ప్రతినిధి (12-04-2024)** తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా దక్కిలి మండలంలో ,దగ్గవోలు ,కె బి పల్లి, పాతనాలపాడు, చాకలపల్లి గ్రామపంచాయతీకి విచ్చేసిన సందర్భంగా గ్రామ ప్రజలు, ఘనంగా స్వాగతించినారు, అనంతరం రోడ్ షో లో పాల్గొని ప్రజల ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలంటే అత్యధిక మెజార్టీతో మన జగన్మోహన్ రెడ్డి ని గెలిపించుకోని మరల ముఖ్యమంత్రిగా చేసుకోవాలని చెప్పారు. మీకు రావాల్సినటువంటి పథకాలను సకాలంలో అందించాలంటే అది మన జగన్మోహన్ రెడ్డి కి మాత్రమే సాధ్యమని ఇది మరి ఎవరికి సాధ్యం కాదని చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు 2019 సంవత్సరంలో రామ నారాయణ రెడ్డిని వైఎస్ఆర్ ఎమ్మెల్యేగా గెలిపించారు కానీ రామా నారాయణ రెడ్డి ఎటువంటి అభివృద్ధి పనులు చేయకుండా తెలుగుదేశం పార్టీ నాయకులకు కొమ్ముకాసి వెంకటగిరి ప్రజలను మోసం చేశారని చెప్పారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ద్వారా వచ్చి వెంకటగిరి నియోజకవర్గం లోని ప్రజలను నాయకులను తెలుగుదేశం పార్టీలోకి చేరుస్తానని చెప్తున్నారు కానీ దానికి తగినట్లు వెంకటగిరి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గానికి వైయస్సార్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసింది నేనేనని మీరందరూ నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు తీయిస్తానని చెప్పారు. మీరందరూ జనార్దన్ రెడ్డి రాజ్యలక్ష్మి మ్మ ల పరిపాలన ఏవిధంగా ఉంటుందో చూశారు. అదేవిధంగా అ కుటుంబం నుంచి వచ్చిన నాకు కూడా అవకాశం ఇచ్చినట్లయితే అభివృద్ధి ఎలాగా ఉంటుందో మీకు ఐదు సంవత్సరాలలో చేసి మీకు చూపిస్తానని చెప్పారు. ఇప్పుడు ఇస్తున్న జగన్మోహన్ రెడ్డి ని నమ్ముతారా, నేను వచ్చి ఇస్తాను అనే చంద్రబాబు నాయుడు ని నమ్ముతారా అని రామ్ కుమార్ రెడ్డి అడిగినప్పుడు జగన్మోహన్ రెడ్డి ని మాత్రమే నమ్ముతామని ప్రజలకు కేరింతలు కొట్టారు.

## మొక్కంపాడు తండా లో ఘనంగా బొడ్రాయి ఊరేగింపు.



**సీ కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి... ఏప్రిల్ 12,**శ్రీ శ్రీ లక్ష్మి శ్రీ భూలక్ష్మి శితల పరమేశ్వరీ (బొడ్రాయి )శ్రీ రేణుక పరమేశ్వరి (ముత్యాలమ్మ )శ్రీ రణపోతురాజు ఊరేగింపు కార్యక్రమం మొక్కంపాడు తండా లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ ఊరేగింపు వేడుకలో గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నారపు రెడ్డి కు ఘన నివాళులు అర్పించిన

**రాష్ట్ర ఐఎన్టి యు సీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్**



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 12:** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం వేపల సింగారం మాజీ సర్పంచ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, గుజ్జుల నారపరెడ్డి శుక్రవారం ఉదయం .7.30ని లకు పరమపదించగా వారి పార్థివ దేహం పై రాష్ట్ర ఐ ఎన్ టి యు సీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ పుష్పమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సాను భూతి వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ కుందూరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బెల్లంకొండ గురవయ్య,వేముల శేఖర్ రెడ్డి ,చింతకాయల రాము, ధర్మోరి వెంకటేశ్వర్లు, శంబిరెడ్డి, తదితరులు,


## పేద విద్యార్థులకు చెక్కుల పంపిణీ..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**మణుగూరు మండల కమ్మ మహాజన సేవ సంఘం ఆధ్వర్యంలో ముగ్గురు ఇంటర్ చదివే పేద విద్యార్థుల కు ఒక్కొక్కరికి 10,000/- రూపాయలు చొప్పున కమ్మ సేవ సంఘాల సమాఖ్య తెలంగాణ వారి సహకారం తో స్కాలర్ షిప్ చెక్కులను శుక్రవారం నాడు మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కమ్మ సంఘాల సమాఖ్య - తెలంగాణ వారిచే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ చదివే పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఇస్తూ చేయుత నిస్తున్నారని ఇటువంటి అవకాశములని పేద విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇస్తూ చేయుత నిస్తునందుకు లబ్ధిదారులు కృత్తతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏఈఓ గురుమూర్తి దంపతులను ఆశీర్వదించిన

# తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** :తల్లాడ మండలంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కంభంపాటి గురుమూర్తికి నిఖితతో వివాహం శుక్రవారం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ బీఆర్ఎస్ పార్టీ తల్లడ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దుగ్గిదేవర వెంకటలాల్, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ తల్లాడ మండల ఉపాధ్యక్షులు ఇస్నపల్లి శ్రీనివాసరావు, వాడవల్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు

## మహనీయుల జయంతుల బ్లూ మార్చ్

# నీలి కవాతును జయప్రదం చేయండి.

- కాంగ్రెస్ పార్టీ మాదిగలకు రెండు పార్లమెంట్ సీట్లు కేటాయించాలి, డా.పిడమర్తి.రవికి కంటోన్మెంట్ అసెంబ్లీ సీటు ప్రకటించి, మాదిగలకు న్యాయం చేయాలి.
- మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మహనీయుల జయంతుల సమన్వయ కర్త.
- మోదుగు.జోగారావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగిన మాదిగల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు. జోగారావు మాట్లాడుతూ ఏప్రియల్ 14న డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదారాబాద్ లో బసీర్ బాగ్ లోని డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి డా.బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం వరకు యస్.సి.కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి.రవి నాయకత్వంలో 4గం.నుంచి 6గం.ల వరకు జరుగు మహనీయుల జయంతుల "బ్లూ మార్చ్ - నీలి కవాతు"కు రాష్ట్రంలోని మాదిగలు, అంబేద్కర్ వాదులు,మహనీయుల వారసులు,అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు రెండు పార్లమెంట్ స్థానాలు, డా.పిడమర్తి.రవికి కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానం కేటాయించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దెల.రవి, వేల్పుల భాస్కర్, నరేష్,రాకేష్,రవికుమార్, జగన్, సురేష్, మల్లయ్య, వెంకటి,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్ ట్రస్ట్ బృందం సభ్యులు వితరణ..



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** శుక్రవారం ఖమ్మం స్థానిక పట్టణానికి చెందిన కొందరు ముస్లిమ్ సోదరులు సామాజిక కార్యకర్తలు రంజాన్ పండుగ సందర్భంగా ఎన్కూర్ మండలం ,,కొత్త మేడేపల్లి,, గ్రామానిక చెందిన 60కుటుంబా 400మంది గిరిజన కోయ ఆదివాసీ మహిళలకు, చిన్నారులకు ,పల్లీలు, బెల్లం, పల్లీ పట్టి, రొట్టెలు, బిస్కెట్స్, చాక్లెట్స్, చెనగా నూనె, సున్నుండలు,వస్త్రములు, మరియు బియ్యం, మొదలగు నిత్యావసర వస్తువులు యన్ జీ వో,,మా రత్నమ్మ స్వచ్ఛ%శీ%ద సేవా సొసైటీ,, నిర్వాహకులు శ్రీనివాస్ ద్వారా అందించీ వారి సేవలు కొనియాడీనారు..

ఈ పంపిణీ కార్ర్యమంలో జావీద్, మోహన్, రాధాకృష్ణ, రంజిత్, రామ కృష్ణ,దిలీప్, అభినవ కుమార్, అర్ కే,సైధమ్మ, చుక్కమ్మ, బీమ్లీ, ఉంగి, ఐత, గంగా, మల్లా, సమ్మక్క, డొక్రి, గంగ రాజ్, శుక్కయ్య, సమ్మయ్య, జోగా, నందా, తదితరులు పాల్గొని దాతలకు పాదాబీ వందనం చేసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు..

## కీసర శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

- మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి



**సి.కే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**

మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికలలో భాగంగా ఈరోజు మేడ్చల్ నియోజకవర్గం కీసర శ్రీ రామలింగేశ్వర స్వామిని టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు, మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి గారు..దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సంధర్భంగా రాబోయే ఎన్నికల్లో మల్కాజిగిరి నుండి భారీ మెజారిటీతో గెలుపొందాలని స్వామి వారిని కోరారు. దర్శించుకున్న వారిలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ,ఉమ్మడి కీసర మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అధికార పార్టీ నేతల కనుసనల్లోనే మైనింగ్ అధికారులు-మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ జిల్లా మైనింగ్ అధికారులు అధికార పార్టీ నేతల కనుసనల్లోనే పనులు చేస్తున్నారని గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ఆరోపించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలతో కలిపి నిర్వహించిన విలేకరుల సమావేశంలో సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ పరిధిలో క్వార్ట్జ్, పలస్పర్ వ్యాపారం చేస్తున్నటువంటి సుమారుగా 100 ఎండియల్ లు ఉన్నప్పటికీ, అధికార పార్టీ నేతలకు సంబంధించి శిస్తు చెల్లిస్తున్నావంటి ఐదు,ఆరు ఎండియల్ లుకు మాత్రమే వారు వ్యాపారం చేసుకునే విధంగా ఏర్పాటుచేసి మిగిలిన వారి అందరి ఎండియల్ లు వ్యాపారం చేసుకోకుండా నిలుపుదల చేయడం దారుణమైన విషయమని.., ప్రస్తుతం రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ ఇంకా అధికార పార్టీ నేతలు చెప్పినట్టు మైనింగ్ అధికారులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రతి ఎండియల్ వ్యాపారస్తులు దగ్గర సుమారుగా 50 నుంచి 75 మంది దినసరి కూలికి వెళుతుంటారని నేడు ఆ కూలి పనులు చేసుకుంటున్నా వారి పొట్ట కొట్టడం ఈ అధికార పార్టీకే చెల్లిందని దుయ్యబట్టారు. కొంతమంది ప్రవేట్ వ్యక్తులు ఎగుమతి అవుతున్న పలస్పర్,క్వార్ట్జ్ లారీలను మార్గమధ్యంలో ఆపి వారికి శిస్తు కట్టారా లేదా అని పరిశీలించుకుని బహిరంగ దందా చేస్తుంటే పోలీసు వారు కూడా నిమ్మకు నీరుతున్నట్టు వ్యవహరించడం సరైనది కాదన్నారు. జిల్లా డిఎమ్ఓ ఇప్పటికైనా మేలుకొని జరుగుతున్నటువంటి అక్రమ దందాను ఆపకుంటే ఎండియల్ వ్యాపారస్తులతో కలిసి పోరాటానికి సిద్ధమవుతామని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆరోజు మీరు కేసులలో చిక్కుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికార పార్టీ ఆగడాలకు దినసరి కూలీ పనులు చేసుకుంటున్నటువంటి పేదవారు నష్టపోతున్నారని ఈ అక్రమ దందా కోసం అధికార పార్టీకి చెందిన కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు గూడూరు రెండో పట్టణంలో ఒక ఆఫీసు కూడా తెరిచి ఉన్నారని ఇప్పటికైనా జిల్లా డీఎంవో మరియు పోలీసు వారు వారి పైన దృష్టి సారించుకుంటే కూటమి ద్వారా ఉద్యమం చేపట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గిద్దలూరు మనోజ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు రహీం ఇజ్రాయిల్ నాలి మధుసూదన్ యాదవ్ మేక శివ కుమార్ యాదవ్ రావురూ సురేంద్ర,జనసేన నాయకులు పేటేటి చంద్రనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం నీ మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో కరకగూడెం మండలం లోని పులుసు బొంత ప్రాజెక్టు సంబంధించి మరొకసారి సర్వే నిర్వహించి రైతు లెవరు నష్టపోకుండా న్యాయం చేయాలని మండల రైతులతో కలిసి పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు లిపాయం వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు లిసయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..

ఈ కార్యక్రమంలో మండల నాయకులు గొగ్గలి రవి, రామకృష్ణ,కార్యకర్తలు యువకులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు...

## ఉపాధి హామి- వసతుల లేమి ఏఐకే ఎంఎస్ జిల్లా కార్యదర్శి జి. సక్రు.



**సీ కే న్యూస్ ఇల్లందు నియోజవర్గం ప్రతినిధి,ఏప్రిల్ 12,**గార్ల మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో కనీస వసతులు కరువై ప్రజలు మండుతున్న ఎండలకు అల్లాడు తున్నారని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించిన ఆయన, ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ఏడు వారాలుగా చేసిన పనులకు ఇంకా డబ్బులు రాలేదని, అలాగే పని జరుగుతున్న ప్రదేశంలో కనీస వసతులు అయిన టెంటు, మంచినీరు, మెడికల్ కిట్లు వగైరా లేవని కూలీలు వాపోయారు.ఎండాకాలంలో ముమ్మరంగా జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కనీస వస్తువులు లేకపోవడం విచారకరమని,తక్షణం ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించి, వెంటనే వారు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని ఉపాధి హామీ అధికారులకు ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# సమాచార హక్కు చట్టం -2005 సదస్సును విజయవంతం చేయాలి

● కొడారి వెంకటేష్ సమన్వయ కమిటీ సభ్యులు



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 12 : సమాచార హక్కు చట్టంపై భువనగిరి లోని రిటైర్ ఎంప్లాయిస్ భవన్ లో శనివారం ఉదయం 11గంటలకు జరిగే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సమాచార హక్కు చట్టం సమన్వయ కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ కోరారు. శుక్రవారం ఆయన భువనగిరి లో మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాచార హక్కుచట్టం ప్రాధాన్యత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాలనలో పారదర్శకత , జవాబుదారీ తనం ఆర్టీఐ తోనే సాధ్యమన్నారు. అవినీతి రహిత సమాజం కోసం సమాచార హక్కు చట్టం ను ఉపయోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో సభాధ్యక్షులుగా సమాచార హక్కు వికాసం సమితి రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ఖుర్షీద్ పాషా, ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎం. ఏ.కరీం (హైకోర్టు అడ్వకేట్) , విశిష్ట అతిథులుగా ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ అధ్యక్షులు ఎం. ఎ. ముజీబ్, ఆత్మీయ అతిథులుగా భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బూరి హరనాథ్ గౌడ్, సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డా.యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రజాప్రతి నిధుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకవరం మోహనరావు, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు భట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, హమీద్ పాషా, పోతుగంటి సంపత్ కుమార్ , చింతకింది వెంకటేశ్వర్లు, బాబు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఆర్టీఐ ఆక్టివిటీ లు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు

# వేద గణితం వేదాల నుంచి పుట్టింది. విజేతలకు ప్రశంసా పత్రాలు.



సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. కచ్చితత్వంతో కూడిన గణితం వేగంగా చేయడానికి , ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మ విశ్వాసం పెరగడానికి వేద గణితం దోహదపడుతుందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. భారతదేశ పవిత్ర గ్రంథాలైన వేదాల నుంచి వేదగణితం పుట్టిందని ఆయన అన్నారు. అబాకస్, వేద గణితంలో నిపుణుల చేత గత మూడు నెలలుగా విశ్వశాంతి విద్యాలయంలో ఉచిత శిక్షణతో పాటు కావలసిన మెటీరియల్ కూడా ఇవ్వడం జరిగింది. శిక్షణ ముగింపు లో భాగంగా పరీక్షలు నిర్వహించి విజేతలకు గురువారం ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ.... గణితంలో నైపుణ్యాలు మెరుగుపరచడానికి వేదగణితం ఉపయోగపడుతుందన్నారు.

జగద్గురు శ్రీ భారతీ కృష్ణ తీర్థజీ మహారాజా అనే సంస్కృత, గణిత మరియు తత్వశాస్త్రంలో పండితుడు 1911 మరియు 1918 మధ్య భారతీయ గ్రంథాల నుండి వేద గణితాన్ని మొదటిసారిగా వెలికితీశారు .1957లో దాని అభివృద్ధిని పూర్తి చేశారు. వేద గణితం నేర్చుకుంటే పోటీ పరీక్షల భారాన్ని తగ్గిస్తాయి. అలాగే విద్యార్థులు తక్కువ వ్యవధిలో మరిన్ని సమస్యలను పరిష్కరించగలరు.

# గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ.



గూడూరు రూరల్ సీకే న్యూస్ :మేజర్ న్యూస్ . గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సిద్ధా, ఊపిరితిత్తుల డాక్టర్ హరిప్రసాద్ సహకారంతో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో శుక్రవారం నిరుపేద గర్భిణీ స్త్రీలకు భోజనాన్ని పంపిణీ చేశారు. డాక్టర్ రాజా, రవి చేతులు మీదుగా గర్భిణీ స్త్రీలకు భోజనాలను పంపిణీ చేశారు. డాక్టర్ రాజా మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సేవలు అనన్య సామాన్యమని. దాతగా వ్యవహరించిన డాక్టర్ హరిప్రసాద్. సిద్ధా ఊపిరితిత్తుల నిపుణులు. అభినందిస్తున్నానని అనేక గ్రామాల్లో తన సొంత ఖర్చులతో ఎంతోమంది పేదలకు సహాయం చేస్తూ అనేక అవార్డులు పొందారని. అటువంటి మంచి డాక్టర్ జె వి వి ద్వారా సేవ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. గర్భిణీ స్త్రీలందరూ కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత డెలివరీ చేసుకొని. ప్రభుత్వం వారు ఇచ్చేటువంటి 5000/- రూపాయలను తీసుకోవాలని సూచించారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ సలహా మేరకు నడుచుకోవాలని కోరారు. హరిప్రసాద్ మాట్లాడుతూ జే వి.వి. సమాజంలో మంచి కోసం ప్రయత్నిస్తుంటారని. నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, రామ మోహన్, సుబ్బారావు, శ్రీనివాసాచారి, ప్రభాకర్, కటకంశ్రీను, జగదీష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత సిపిఐ మావోయిస్ట్ దళ సభ్యుల కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా పోలీసులు.






సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 141 బి ఎన్, 81 బి ఎన్ సిఆర్పిఎఫ్ మరియు సి ఆర్ పి ఎఫ్ దక్షిణ మండల రేంజ్ ఫీల్డ్ టీం సమక్షంలో నలుగురు మావోయిస్టు దళ సభ్యుల లొంగుబాటు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చర్ల పోలీస్ స్టేషన్లో నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాలలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో "ఆపరేషన్ చేయూత" ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిషేధిత సీపిఐ మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ప్రజలను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని తమ ఉనికి కోసం, స్వార్థ ప్రయోజనాల కోసం వారిచేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకొని అభివృద్ధి నిరోధకులు గా మావోయిస్టులు వ్యవహరిస్తున్నారని అన్నారు.చిన్న చిన్న సమస్యలు,కారణాల వలన కుటుంబాలను వదిలేసి తెలిసీ తెలియక మావోయిస్టు పార్టీలోకి వెళ్లి చాలా మంది అమాయకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు.వారందరూ తిరిగి జనజీవన స్రవంతిలో కలవడానికి పోలీసు వారు వారి కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమం ద్వారా అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందని తెలియజేశారు.జిల్లా నుండి నిషేధిత సిపిఐ పార్టీలో పనిచేస్తున్న దళ సభ్యులంతా లొంగిపోయి ప్రభుత్వం నుంచి వారికి అందే అన్ని రకాల ప్రతిఫలాలను పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి స్పందించి నలుగురు దళ సభ్యుల లొంగుబాటు.

1).చర్ల మండలం బూరుగుపాడుకి చెందిన వంజం దేవా, 2).కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన కాంపెల్లి రాజ్ కుమార్ఏరంజిత్, 3). చతిస్గడ్ సుకుమా జిల్లాకు, జేగురుగొండ మండలం తిమ్మాపూర్ కు చెందిన సోడి గంగాఏఅశోక్ మరియు 4).సుకుమా జిల్లా డోకుపాడు గ్రామానికి చెందిన కల్మ దేవే లు నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక,మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుల వేధింపులు తట్టుకోలేక ఈరోజు పోలీసులు ఎదుట లొంగిపోవడం జరిగిందని తెలిపారు.

గతంలో పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దళ సభ్యులకు రివార్డుల అందజేత

ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన దళసభ్యులైన

1.మడివి కృష్ణ, ఎర్రం పాడు గ్రామం, చర్ల మండలం (04లక్షలు)

2.పూణే%శీ% ఆడమయ్య,అడవి రామవరం గ్రామం గుండాల మండలం (లక్ష రూపాయలు)

3.వెట్టి బీమా,పెంటపాడు గ్రామం,చింతగుప్ప,సుకుమా జిల్లా నకు లక్ష రూపాయల నగదును జిల్లా ఎస్పీ చెక్కుల రూపంలో అందజేశారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు.

చర్ల పోలీస్ స్టేషన్లో కమాండ్ కంట్రోల్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

మేము సైతం కార్యక్రమంలో భాగంగా చర్ల మండలం లోని వ్యాపారస్తులు మరియు ప్రజలు స్వచ్ఛందంగా తమ తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించేందుకు గాను సుమారుగా చర్ల పోలీసు వారికి రూ.9,50,000/- అందజేశారు.నేరాల నియంత్రణ కొరకు చర్ల మండలంలో మొత్తం 54 సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసి చర్ల పోలీస్ స్టేషన్లో వీటికి సంబంధించిన కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేయడమైనది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ఈ కమాన్ కంట్రోల్ ను ప్రారంభించారు. నేరాల నియంత్రణలో భాగంగా తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంలో పాత్ర వహించిన చర్ల మండల వ్యాపారస్తులకు, ప్రజలకు ఈ సందర్భంగా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సి ఆర్ పి ఎఫ్ 51 బి ఎన్ అడిషనల్ కమాండెంట్ సునీల్ కుమార్,141 బి ఎన్ సి ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్ మరియు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,రమేష్, అశోక్ రెడ్డి,ముత్యం రమేష్ మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి



● నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి భారాస నేత డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



సీ కే న్యూస్ ప్రతినిధి ,కొల్లాపూర్:ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని ప్రజలు రక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితులు దేశంలో నెలకొన్నాయని భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలో కె.ఎస్ ఈవెంట్ హాల్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన పండుగ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, దీన్ని అడ్డుకోవాల్సిన చారిత్రక అవసరం మనందరిపై ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ద్వారానే బీసీ,ఎస్సీ,ఎస్టీ,మత మైనార్టీలకు హక్కులు కలిగి,న్యాయం జరుగుతుందని ఆర్.ఎస్.పి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడంతోపాటు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో మెలగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అలాగే ఆయన ప్రత్యేకంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు ప్రత్యేకంగా భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని దాని గురించి పార్లమెంట్లో మాట్లాడే గొంతుకను అవుతున్నానని అందరూ కూడా నన్ను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని ఆయన కోరారు అంతకు ముందు మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామంలో భారాస నాయకులు రాంపోగు నాగరాజు- శ్రీలేఖ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆర్ఎస్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఉన్న బీఆర్ఎస్ ప్రధాన నాయకులు మరియు ఆర్ఎస్పి ప్రధాన అనుచరులు తదితరులు పాల్గొన్నారు

# ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఎస్ పి కార్యకర్తల సమావేశం

ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్

సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నేరేడ్మెట్ లోని మహాబోధి ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలందరూ మూకుమ్మడిగా బిజెపి పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశ అభివృద్ధి కోసం ప్రపంచంలో భారత్ దేశాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. అంతేకాకుండా షెడ్యూల్ కులాల వర్గీకరణ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన ఒక్కసారి మాట ఇస్తే మాట నిలబెట్టుకుంటారని ఈ సందర్భంగా మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కాలంలో ఈటెల రాజేందర్ కూడా తెలంగాణ ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని మంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ అమలు చేశారని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులతోపాటు బిజెపి కార్యకర్తలు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు




# మద్యం దుకాణాల ద్వారా వైఎస్ జగన్మోహన్ రెడ్డి వేలాది కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారు.



గూడూరు రూరల్.సీ కే న్యూస్ ప్రతినిధి
మేజర్ న్యూస్.గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో %చీణాా% కూటమి నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం %చీణాా% కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తామని రాష్ట్రంలోని మహిళలకు హామీ ఇచ్చి .ఎన్నికల్లో గెలిచిన అనంతరం వైసిపి ప్రభుత్వం మద్యాన్ని నిషేధం చేయకపోగా ప్రభుత్వమే మద్యం దుకాణాలను నడుపుతూ నాసిరకం %జే% బ్రాండ్ మద్యాన్ని రాష్ట్రంలో అమ్మడం ద్వారా వేలాది మంది మృత్యువాత పడ్డారని అదేవిధంగా వేలాదిమంది అనారోగ్యానికి గురి అయ్యారని ఒక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రంలో నిర్వహించిన సర్వే ద్వారా వెల్లడి అయ్యిందని వివరించారు . 20 సంవత్సరాల కాలం పాటు రాష్ట్రంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని వైసిపి ప్రభుత్వం తీసుకున్న రుణానికి చెల్లించే విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహరించారనిదుయ్యపట్టారు .
వైసీపీ తీసుకు వచ్చిన మద్యం పాలసీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు అతని అనుచరులకు లాభం చేకూర్చే విధంగా వ్యవహరించిన ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అయినటువంటి వాసుదేవా రెడ్డిని తొలగించాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి , జనసేన పార్టీ , బిజెపి నాయకులు పాల్గొన్నారు..

# భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి..

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్.



కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,
ఈనెల 17 ,18 తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, పట్టాభిషేకంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడానికి, నియమించ బడ్డ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి యొక్క విధులు సక్రమంగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.
శుక్రవారం నాడు ఐటీడీఏ క్యాంప్ ఆఫీసు నుండి టెలికాన్ఫిరెన్స్ ద్వారా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకమునకు తీసుకోవలసిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణమునకు విచ్చేయు భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తగినన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అలాగే మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని, మెడికల్ క్యాంపులలో నియమించబడ్డ సిబ్బంది యొక్క ఫోన్ నెంబర్లు వారి యొక్క లొకేషన్లు సంబంధిత డిఎంహెచ్వో దగ్గర ఉంచుకోవాలని, అలాగే సిబ్బంది యొక్క పేర్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. సంబంధిత ఆర్డీవో వివిధ పనులకు కేటాయించబడిన సిబ్బందికి డ్యూటీ పాసులు అందజేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారి కళ్యాణానికి వచ్చుచున్న మహిళలకు అవసరమైన ఏర్పాట్లు సమకూర్చాలని అన్నారు. భద్రాచలంలో ముఖ్యంగా పాలిచ్చే తల్లులకు ప్రత్యేకంగా రెండు సెంటర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. భద్రాచలం పట్టణం లోని వీధులు, వార్డులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా సంబంధిత ఈవో గ్రామపంచాయతీ వార్డుల వారీగా స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని, అలాగే వారి యొక్క ఫోన్ నెంబర్లు దగ్గర ఉంచుకోవాలని, ముఖ్యంగా కళ్యాణం జరిగే ప్రదేశాలలో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేలా తగినంత సిబ్బందిని నియమించాలని అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు వారికి అవసరమైన సమాచారం అందించడానికి సమాచార కేంద్రాలు ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటుచేసి మైక్ ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ఉండాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కు ఆదేశించారు. వేసవికాలం నడుస్తున్నందున కళ్యాణము మరియు పట్టాభిషేకానికి వచ్చే భక్తులకు మిషన్ భగీరథ ద్వారా లక్ష వాటర్ ప్యాకెట్లు మరియు మజ్జిగ ప్యాకెట్లు అలాగే భద్రాచలం పట్టణంలో జనసంచారం ఎక్కువ ఉన్నచోట వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని, మంచినీటి సరఫరా కొరకు 30 సెంటర్లు ఏర్పాటు చేసి అక్కడ ప్రతి సెంటర్కు ఉదయం సాయంత్రం రెండు షిఫ్టుల వారీగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మిషన్ భగీరథ ఈ ఈకి ఆదేశించారు. కళ్యాణం మరియు పట్టాభిషేకమునకు విచ్చేయుచున్న విఐపి లకు ఐటిసి ద్వారా మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ పాకెట్లు అలాగే ప్రెస్ వారికి భోజన సౌకర్యం కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఐటీసీ వారికి ఆదేశించారు. ఈఈ ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు ప్రస్తుతం 100 టాయిలెట్లు మాత్రమే ఉన్నాయని, అదనంగా తాత్కాలికంగా 150 టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పర్ణశాలలో 10 మరుగుదొడ్లు 10 బాత్రూంలు ఉన్నాయని, అదనంగా 05 బాత్రూములు, పది మరుగుదొడ్లు తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని అన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవమునకు అధికారులు ఏర్పాటు చేసిన సౌకర్యాలు అన్ని సరిగా ఉన్నవి, లేనివి పర్యవేక్షిస్తూ ఉండాలని దేవస్థానం ఈవో కు ఆదేశించారు.
అధికారులు మరియు సిబ్బంది అందరూ కలిసి సమన్వయంతో ప్రత్యేక బాధ్యత తీసుకొని వారికి అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించి కళ్యాణం మరియు పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు సహకరించి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, డిఎంహెచ్ఓ శిరీష, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలేష్, డి డబ్ల్యూ ఓ విజేత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షరిపోద్దిన్ , గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బి. ర్. ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశన్ని విజవంతం చేయండి

- గొంగిడి సునితా మహేందర్ రెడ్డి
- ఆలేరు మాజీ శాసనసభ్యులు



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 12:భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఆలేరు శాసనసభ నియోజకవర్గ బి. ఆర్. ఎస్. పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం శనివారం ఆలేరు ప్రకాష్ గార్డెన్ లో జరుగుతుందని, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆమె ఆలేరు లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బి. ఆర్. ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపుకోసం సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ , మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొంటారని ఆమె తెలిపారు.టిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ జిల్లా ఆర్టిఏ మెంబర్ పంతం కృష్ణ,పత్తి వెంకటేష్ ,జింకల రామకృష్ణ, దయ్యాల సంపత్,పూల శ్రావణ్, జింకల భరత్, జూకంటి వెంకటేష్ ,జూకంటి ఉప్పలయ్య,బింగి రవి,మండల పార్టీ కార్యదర్శి రచ్చ రామ్ నరసయ్య, జల్లి నరసింహులు, బందెల విష్ణు,సిరిగిరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బూచేపల్లి



సీ కే న్యూస్ : ముండ్లమూరు మండల కేంద్రం లో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి గారి ఆత్మీయ సమావేశం లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ముండ్లమూరు ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు పరిచయం చేశారు

## సమాచార హక్కు చట్టంపై జరిగే సదస్సును విజయవంతం చేయాలి....ఖుర్షీద్ పాషా



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 12 :సమాచార హక్కు చట్టంపై నేడు భువనగిరి లోని పెన్షనర్స్ భవనంలో ఉదయం 11గంటలకు జరిగే సదస్సును విజయవంతం చేయాలని సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి ,ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా కోరారు.శుక్రవారం ఆయన భువనగిరి లో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాచార హక్కుచట్టం ప్రాధాన్యత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పారదర్శక పాలన జవాబుదారీ తనం ఆర్టీఐ తోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు,చీఫ్ రిటైర్డ్ ఇంజనీర్ ఎం. ఏ.కరీం,హైకోర్టు అడ్వకేట్ ,ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ అధ్యక్షులు ఎం. ఎ. ముజీబ్, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బూరి హరనాథ్ గౌడ్,సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డా.యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రజా ప్రతి నిధుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకవరం మోహనరావు, జిల్లా సమాచార హక్కు చట్టం సమన్వయ కమిటీ సభ్యులు కోడారి వెంకటేష్,దళిత ఐక్య వేదిక అధ్యక్షులు భట్టు రామచంద్రయ్య,పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగా శివలింగం ,హమీద్ పాషా, పోతుగంటి సంపత్,చింతకింది వెంకటేశ్వర్లు,బాబు తదితరులు హాజర్ కానున్నారాన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు ప్రధాన ఎజెండా.

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
- సిపిఐలో చేరిన కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు.
- కూనంనేని సమక్షంలో నలుగురు కౌన్సిలర్లు, తాజామాజి సర్పంచ్ సిపిఐలో చేరిక.
- పలుపార్టీల నుంచి చేరిన పలువురు నాయకులు, కార్యకర్తలు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,కొత్తగూడెం : ప్రజా సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కార కోసం అనునిత్యం శ్రమించడమే కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, కమ్యూనిస్టు పార్టీ తరుపున గెలిచిన ప్రజాప్రతినిధుల ప్రధాన ఎజెండాగా ఉంటుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ లో శుక్రవారం జరిగిన కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడారు. కార్మికులు, కర్షకులు, శ్రమైక జీవుల కోసం ఆవిర్భవించింది సిపిఐ పార్టీ అని అన్నారు. ప్రజలను, ప్రజలకోసం పనిచేసే కమ్యూనిస్టు కార్యకర్తలను ఎల్లవేలాలా కంటికి రెప్పేలా కాపాడుకుంటామని, ఉద్యమాల ద్వారా మొద్దు నిద్రపోతున్న పాలకులను తట్టిలేపుతామన్నారు. రాబోయే పార్లమెంట్లు ఎన్నికల్లో ప్రజలను అప్రమత్తం చేయాల్సిన భాధ్యత కమ్యూనిస్టులపై ఉందని, తెలంగాణలోనూ, కార్పోరేట్కు ఊడిగంచేస్తూ, ప్రజలమధ్య కుల, ప్రాతీయ చిచ్చుపెడుతున్న బిజెపిని దేశం పొలిమేరల వరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ సమావేశం సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు, ఫోర్ ఇంక్లైన్ జిపి తాజా మాజీ సర్పంచి, పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి కూనంనేని సిపిఐ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించి ప్రాధమిక సభ్యత్వాన్ని అందజేశారు. పార్టీలో చేరిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు బి ప్రజలకు సేవలందించాలని, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేయడంతో పాటు అవసరమైతే పెద్ద ఎత్తున ప్రజాపోరాటాల నిర్మించాలని తద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సిపిఐలో చేరిన వారిలో కౌన్సిలర్లు మాచర్ల రాజకుమారి, బోయిన విజయ్ కుమార్, పి.సత్యనారాయణచారి, నేరెల్ల సమైక్య, మాజీ సర్పంచ్ కాళీవిశ్వనాద్, పలుపార్టీల నాయకులు, కార్యకర్తలు మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, బొౌతు బాబూరావు, బొక్క శ్రీనివాస్, కర్రె వాసు, రామంచి శ్రీనివాస్, మి, కుమార్, మద్దిపాక సుధాకర్, భూక్య లాలు, ఎండి.సుబాని తదితరులు ఉన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జిల్లా సమితి నభ్యులు వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, వి.మల్లికార్జున్‌రావు, జి.వీరస్వామి, మునిగడప ర్లు, భూక్య శ్రీనివాస్, జక్కుల రాములు, నాయకులు ఎస్.వెంకటేశ్వర్‌రావు, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, ధనలక్ష్మి, కిరణ్స్ మూడు గణేష్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కుంజా బొజ్జి మూడో వర్ధంతి వేడుకలు




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12, చర్ల మండలంలోని కామ్రేడ్ బి ఎస్ రామయ్య భవన్లో భద్రాచలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి మూడవ వర్ధంతి వేడుకను ఘనంగా నివాళులర్పించారు ఈ సమావేశానికి సిపిఎం మండల కమిటీ మెంబెర్ హరి నాగ వర్మ అధ్యక్షతన ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ కుంజా బుజ్జి భద్రాచలం నియోజకవర్గం ప్రజలకు వెలకట్టలేని సేవలు చేశారని వారు కొనియాడారు చర్ల మండలం లోని అన్ని వర్గాల ప్రజలకు వెలలేని సేవ చేశారని ఈ ప్రాంతంలో తునికాకు పోరాటాలు కూలి పోరాటాలు సాగునీరు తాగునీరు చెక్ డ్యాములు మారుమూల గ్రామాలకు నిర్మాణం మెరుగైన విద్య వైద్య సౌకర్యాల కల్పన అన్ని వర్గాల ప్రజలకు ఎమ్మెల్యే కోటా నుంచి వచ్చినటువంటి కాలనీ ఇల్లు ఇచ్చి ప్రజలకు ఎంతో మేలు చేశారని అన్నారు అటువంటి ప్రజా ప్రతినిధులు నేటి కాలంలో ఉండరని ఇప్పుడున్న ప్రజలు ఆనాడు ఉన్న ప్రజల వలె లాగా ఆలోచన చేయాలని అన్ని వర్గాల ప్రజలు ఆలోచించి నప్పుడే పోడు భూములకు పట్టాలు గాని ఇళ్ల స్థలాలు గాని ఆ దశగా పోరాటాలు చేస్తూనే అన్ని సంక్షేమ పథకాలు అనుకోవాలని ఇప్పుడున్న కాలంలో ప్రతి గ్రామంలో మంచినీటి కొరత చాలా తీవ్రంగా ఉన్నదని దీన్ని ఉన్నతాధికారులు ఆలోచించాలని మనిషి బ్రతకడానికి చాలా ముఖ్యమైనది కాబట్టి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఎక్కడికి అక్కడే గ్రామాలలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని లేనియెడల ఆ ప్రజలును ఐక్యత చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి రాబోయే రోజుల్లో దశల వారి పోరాటాలు చేస్తామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు అన్నారు ఈ కార్యక్రమంలో వందే నరసింహ హైకోర్టు అడ్వకేట్ చర్ల దోమల శరత్ బాబు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## బొమ్మలరామారం మండలం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు.

- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 12 :యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నుండి బిఆరెస్,ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు జరిగాయి.బొమ్మలరామారం మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిడి రాంరెడ్డి యాదగిరిగుట్టలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య,జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి గారి,సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు...విరితో పాటు హాజీపూర్,చౌదరిపల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గెలిచిన వంద రోజుల్లోనే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఆలేరు నియోజకవర్గం లో భారీ మెజార్టీతో బీర్ల ఐలయ్య ని గెలిపించినట్టుగానే ఎంపీ ఎలక్షన్స్ లో భారీ మెజార్టీ ఇచ్చి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారెంటీ ల అమలు చేసిందని,రాహుల్ గాంధీ ప్రకటించిన ఐదు న్యాయ్ లు,25గ్యారెంటీ లను కూడా పార్లమెంట్లో మన అభ్యర్థిని గెలిపించుకుంటే రాష్ట్రంలో ఇటు దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో అమలు చేసుకోవచ్చని బీర్ల ఐలయ్య తెలిపారు.కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వారిలో చౌదరిపల్లి గ్రామ శాఖ,బొమ్మలరామరం మండలం యాదవ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ హాజీపూర్ గ్రామం నుండి మెట్ల నవీన్ వార్డు సభ్యుడు, శ్రీనివాస్ గౌడ్,నిర్మల ఎల్లా గౌడ్, ఫకీర్ బుచ్చిరెడ్డి,రామిడి సంజీవరెడ్డి,రామిడి మాదిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పూర వెంకట గౌడ్ ,రవి గౌడ్ ,యాదగిరి, వెంకటేష్ ,ప్రవీణ్, రాజకుమార్ ,రాంరెడ్డి ,మహేష్, గణేష్ ,జాంగిర్ ,సాయి గౌడ్ ,అజయ్.చౌదరిపల్లి గ్రామం నుండికూకుట్ల ఈశ్వర్ యాదవ్, ఊర బిక్షపతి, గుండ బోయిన కృష్ణ,కొడిమ్యాల బల్ రెడ్డి, పొన్నాల నారాయణరెడ్డి, ఎనగండ్ల నరేష్,కోట శ్రీధర్,కోట నరసింహ,నరేందర్, జాంగిర్,రాజు,రవి ,తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# అభివృద్ధి .సంక్షేమం . రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆదరించండి.

● ఎమ్మెల్సీ మేరుగా మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి.

సీ కే న్యూస్ :ఎన్నికలలో ప్రచారంలో భాగంగా గూడూరు మున్సిపాలిటీలోని శుక్రవారం సాయంత్రం 12 వార్డులలో ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరి పాలన సాగిస్తున్నారని,మహిళా సంక్షేమానికి పెద్దపీఠ వేసేలాఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నారని పేర్కొన్నారు.మహిళల సంక్షేమానికి వైయస్ఆర్ చేయూ త,వైయస్ఆర్,ఆసరా,కాపు నేస్తం,అమ్మబడి,జగనన్న తోడు, వైయస్సార్ సున్నావడ్డీ,డ్వాక్రా రుణాలు తదితర పథకాల ద్వారా మహిళల ఆర్థిక సాధికా రతగా పెద్దపేఠ వేస్తున్నారని తెలిపారు.అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డిని పేర్కొన్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మెరుగ మురళీధర్ ను ఆదరించాలని అత్యధిక మెజార్టీతో తన తండ్రి విజయానికి దోహదపడాలన్నారు. ప్రజల ముంగిట పాలనకే సచివా లయం,వాలంటరీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని తెలి పారు.రాష్ట్ర అభివృద్ధి జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని కొన్నియాడారు.జగనన్న విద్యా దీవెన పథకంద్వారా ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు విద్యను అందిం చారని తెలిపారు.విదేశీ పెట్టుబడులతో ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి తీసుకువచ్చి నిరుద్యో గ యువతకు ఉపాధి కల్పించాల ని తెలిపారు.దేశంలోనే మొట్టమొదటి సారిగా,రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి, అవసరమైన వారందరికీవైద్యం అందించడంజరిగిందన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య వైద్య పరీక్షలను నిర్వహించి,మందులను ఉచితం గా అందజేయడం జరిగిందన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటి వద్దకే




వైద్యాన్ని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అందిం చారన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇప్పటికే వైద్యా న్ని ప్రజలవద్దకు చేర్చిన ముఖ్య మంత్రి, ఆరోగ్యసురక్ష ద్వారా స్పెషలిస్టు సేవలను సైతం గ్రామా ల్లోకి తెచ్చారన్నారు.డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ,108 ద్వారా వైద్యాన్ని పేదప్రజలకు అందిస్తే,ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి దానిని మరింత చేరువ చేర్చారని కొనియాడారు. ప్రజల సుఖ సంతోషాలే వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని,అవ్వ తాతలు,వితం తువులు,వికలాంగులకు దేశం లోనే రూ"3 వేలు పెన్షన్ అందిస్తు న్న ఏకైకరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఈ ఘనత ఒక సీఎం జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కు తుందన్నారు.జగన్మోహన్ మోహన్ రెడ్డి,పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి మాట నిలబెట్టుకున్నార న్నారు.జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నా రు.ఐ ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడిశ్రీనివాసులు తిరుపతి జిల్లా, బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్. 12 వార్డ్ కన్వీనర్ జమళ్ళ వాసు,,మాజీ కౌన్సిలర్ జమళ్ళ సుకన్య,, మోదీబోయిన సురేష్,, విజయ..మైనార్టీ నాయకులు ఎస్కే రఫీ. అల్తాఫ్ షబ్బీర్ భాష ఒకటో వార్డు కన్వీనర్ బొడ్డు జయరామయ్య. సోషల్ మీడియా కన్వీనర్ దుగ్గన వినోద్ కుమార్. కొట్టు అశోక. బట్టా శివ,చింతల శ్రీనివాసులు దాసరి వెంకటేశ్వర్లు.. గురవయ్య ,సతీష్ రెడ్డి , గోవర్ధన్ ,సునీల్ రెడ్డి ,యస్వంత్,మురళి ,షాబీర్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి కనుసనల్లోనే మైనింగ్ అధికారులు.



గూడూరు రూరల్.సీ కే న్యూస్ :
మేజర్ న్యూస్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ జిల్లా మైనింగ్ అధికారులు అధికార పార్టీ నేతల కనుసనల్లోనే పనులు చేస్తున్నారని గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ఆరోపించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలతో కలిపి నిర్వహించిన విలేకరుల సమావేశంలో సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ పరిధిలో క్వార్ట్జ్, పలస్పర్ వ్యాపారం చేస్తున్నటు
వంటి సుమారుగా 100 ఎండియల్ లు ఉన్నప్పటికీ, అధికార పార్టీ నేతలకు సంబంధించి శిస్తు చెల్లిస్తున్నావంటి ఐదు,ఆరు ఎండియల్ లుకు మాత్రమే వారు వ్యాపారం చేసుకునే విధంగా ఏర్పాటుచేసి మిగిలిన వారి అందరి ఎండియల్ లు వ్యాపారం చేసుకోకుండా నిలుపుదల చేయడం దారుణమైన విషయమని.ప్రస్తుతం రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ ఇంకా అధికార పార్టీ నేతలు చెప్పినట్టు మైనింగ్ అధికారులు వ్యవహారిం
చడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రతి ఎండియల్ వ్యాపారస్తులు దగ్గర సుమారుగా 50 నుంచి 75 మంది దినసరి కూలికి వెళుతుంటారని నేడు ఆ కూలి పనులు చేసుకుంటున్నా వారి పొట్ట కొట్టడం ఈ అధికార పార్టీకే చెల్లిందని దుయ్యబట్టారు. కొంతమంది ప్రవేట్ వ్యక్తులు ఎగుమతి అవుతున్న పలస్పర్,క్వార్ట్జ్ లారీలను మార్గమధ్యంలో ఆపి వారికి శిస్తు కట్టారా లేదా అని పరిశీలించుకుని బహిరంగ దందా చేస్తుంటే పోలీసు వారు కూడా నిమ్మకు నీరుతున్నట్టు వ్యవహరించడం సరైనది కాదన్నారు. జిల్లా డిఎమ్ఓ ఇప్పటికైనా మేలుకొని జరుగుతున్నటువంటి అక్రమ దందాను ఆపకుంటే ఎండియల్ వ్యాపారస్తులతో కలిసి పోరాటానికి సిద్ధమవుతామని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆరోజు మీరు కేసులలో చిక్కుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికార పార్టీ ఆగడాలకు దినసరి కూలీ పనులు చేసుకుంటున్నటువంటి పేదవారు నష్టపోతున్నారని ఈ అక్రమ దందా కోసం అధికార పార్టీకి చెందిన కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు గూడూరు రెండో పట్టణంలో ఒక ఆఫీసు కూడా తెరిచి ఉన్నారని ఇప్పటికైనా జిల్లా డీఎంవో మరియు పోలీసు వారు వారి పైన దృష్టి సారించుకుంటే కూటమి ద్వారా ఉద్యమం చేపట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గిద్దలూరు మనోజ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు రహీం ఇజ్రాయిల్ నాలి మధుసూదన్ యాదవ్ మేక శివ కుమార్ యాదవ్ రావురూ సురేంద్ర,జనసేన నాయకులు పేటేటి చంద్రనీల్ తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంటులో తెలంగాణ ప్రజల వాణి వినిపించగలిగేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే.

● పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు ఎన్నికల సమావేశం.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.
ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎంపీ నాగేశ్వరరావు ని మళ్ళీ ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరుతూ పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో మండల కేంద్రంలోని వి.యం సప్తపది ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరావు , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధుగారు సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. మంచి సంప్రదాయాలు విలువలతో నాడు రాజకీయం చేస్తే నేడు విరుద్ధంగా పరిపాలన సాగుతుందని. పరస్పరం గౌరవించుకొనే పరిస్థితులకు భిన్నంగా నేడు రాజకీయాలు ఉన్నాయని అన్నారు నాటి ప్రభుత్వములో ఏ పథకంలో రాజకీయ వివక్షతో ఆపలేదని గుర్తుచేశారు. ధాన్యం బస్తాలపై 500 రూపాయల బోనస్ ను ఎగ్గొట్టడానికే ధాన్యం కొనుగోలుపై సమీక్షల పేరుతో ప్రభుత్వం కాలం వెళ్ళబుచుతుందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు 6 గ్యారంటీలను ఇవ్వని ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరరావు ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

## కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణ సోమిరెడ్డితోనే సాధ్యం



సీ కే న్యూస్ కాకాణి గోవర్ధన్ రెడ్డి తెరిచిన అక్రమ టోలుగేటు కారణంగా ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ 12 వేల మంది పోర్టు ఉద్యోగులు, కార్మికులు కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణకు అలుపెరగని పోరాటం చేస్తున్న సోమిరెడ్డికి అండగా నిలవాలని ముత్తుకూరు మండల ప్రజల నిర్ణయం వైసీపీకి గుడ్ బై చెప్పి సోమిరెడ్డికి అండగా నిలుస్తున్న ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరిన ముత్తుకూరు పంచాయతీలోని నక్కలమిట్ట(ఆర్ ఆర్ కాలనీ)కు చెందిన 10 కుటుంబాలు నినెల్లూరు వేదాయపాళెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఆత్మీయ ఆహ్వానం పలికిన మాజీ మంత్రి, టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
టీడీపీలో చేరిన వారిలో మేనాటి శివశంకర్, నెల్లూరు నగేష్, కైలాసం వెంకటరమణయ్య, నెల్లూరు బాలయ్య, శ్రీకాంత్, పవన్, మహేష్, పాకం రాజయ్య, మల్లిక పోలయ్య, మేనాటి శ్రీనివాసులు

## రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీకి మిగిలేది అయ్యా కొడుకులే

ఉమ్మడి కీసర మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి



సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి కీసర (కీసర,దమ్మాయిగూడ, నాగారం) మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారి అధ్యక్షతన కీసర లోని కే బి ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి సునీత రెడ్డి, మాజీ మంత్రి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పార్లమెంటు ఎన్నికల ఇంఛార్జ్ మైనంపల్లి హన్మంత రావు, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ గార్లు హాజరయ్యారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీకి మిగిలేది అయ్యా కొడుకులేనని, త్వరలోనే ఆ పార్టీకి చాలా మంది వీడ్కోలు పలికేందుకు సిద్ధంగా ఉన్నారని,గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి పరిపాలనా దక్షతకు రాష్ట్ర ప్రజలందరూ మద్దతు పలుకుతున్నారని,అది రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రస్ఫుటంగా కనపడుతుందని,కే సి ఆర్, కేటీఆర్ లు ఉత్తర ప్రగల్భాలు మానుకుని, ముందు వాళ్ళ ఇల్లు చక్కదిద్దుకోవాలని, రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గాన్ని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు.ఈ సమావేశంలో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, కీసర,దమ్మాయిగూడ, నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల కృష్ణ యాదవ్,ముప్పా రామారావు, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,టిపిసిసి జనరల్ సెక్రటరీ గోగుల సరిత,నాయకులు రాపోలు రాములు గార్లు మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులను వెంటనే తొలగించాలి.

గూడూరు రూరల్ .సికె న్యూస్ :మేజర్ న్యూస్. అధికార పార్టీ అండతో సిండికేట్ గా ఏర్పడి ఎండీఎల్ లైసెన్స్ దారుల నుంచి అక్రమ వసూళ్లు చేస్తున్న వారితో పాటు, వారికి సహకరిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు డిమాండ్ చేశారు. మైనింగ్ అధికారుల అండదండలతో మైనింగ్ సిండికేట్ మాఫీయా చేస్తున్న అరాచకాల నుంచి కాపాడుకునేందుకుకు జనసేన పార్టీ మద్దత్తు కావాలని మినరల్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం జనసేన పార్టీ నాయకులకు వినతిపత్రం అందజేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియచేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో సుమారు 100 మందికి క్వార్జ్ మరియు ఫాల్స్ఫర్ మైన్స్ లకు అనుమతులు మంజూరు చేసి ఉండగా,సిండికేట్ మాఫీయా ప్రోద్బలంతో అధికారులు కేవలం ఐదు, ఆరు మంది మాత్రమే వ్యాపారం చేసుకునేందుకు అనుమతులు ఇచ్చి మిగిలిన వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బ్లాక్ చేయడం జరిగిందన్నారు. లోడు తో వెళుతున్న వాహనలను సిండికేట్ పేరుతో ప్రయివేటు వ్యక్తులు ఆపి అక్రమంగా జె టాక్స్ పేరిట వసూళ్లు చేస్తున్నారని, ప్రశ్నిస్తే దాడులకు దిగడం దారుణమన్నారు. జె.మాఫియా చేస్తున్న అక్రమాల పై చర్యలు తీసుకోవాలని మైనింగ్ డీడీ, డీఓఎం, జిల్లా కలెక్టర్



కి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ వారు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు. న్యాయస్థానాల ఉత్తర్వులను ఖాతరు చేయకుండా సిండికేట్ మాఫీయా కు అండగా అధికారులు నిలవడం సిగ్గు చేటన్నారు. మైనింగ్ మాఫియా కు అండగా ఉన్న అధికారుల పై ఎన్నికల కమిషన్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతో పాటు ఏండీఎల్ అసోసియేషన్ న్యాయంగా వ్యాపారం చేసుకునేందుకు జనసేన పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లోజనసేన నాయకులు చంద్రనీల్, ఎం డీ ఎల్ అసోసియేషన్ సభ్యులు మధు యాదవ్, జనసైనికులు పాల్గొన్నారు..

## కీ.శే. తాటి రామచంద్రం జ్ఞాపకార్థంగా బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు





సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఏప్రిల్ 12:కీర్తిశేషులు బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాటి రామచంద్రం జ్ఞాపకార్థం గా రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని తాటి వెంకటేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, ఐఎన్టీయూసీ స్టేట్ ఆర్గనైజర్ బోయ రామచంద్రం, రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, మొగుదాల రమేష్, కామిశెట్టి భాస్కర్, సందగల్ల సతీష్, గుండు మల్లయ్య, లందగిరి భీమయ్య ఎస్.కె జానీ బాబు, సామకూర రాజయ్య, ఆవుల ఏసుదాసు, మలిగే మల్లేష్, బొంగు రమేష్ తిరుపతి రవీందర్,ఊదరి శ్రీనివాస్ ఊదరి మహేష్, తొర్పునూరి రవి, రేఖం గోపి, సింగన బోయిన రమేష్, ఏజాజ్ పాష, కోడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవం కంటే పెద్దది ఏదీ లేదు.

బిజెపికి రాజీనామా చేస్తా: ఎంపీటీసీ సోమరౌతు అనిత కుమారి.

సీ కే న్యూస్ :బిజెపికి ఎంపీటీసీ సోమరౌతు అనిత కుమారి రాజీనామా చేస్తానన్నారు. శుక్రవారం పోలవరంలోని తన నివాసంలో అనుచరులతో సమావేశమైన ఆమె పత్రికా ముఖంగా బిజెపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఏపీ బిజెపి రాష్ట్ర నాయకత్వంలో సమస్య లేదన్నారు. ఎటు తిరిగి పోలవరం బిజెపి నాయకత్వ తీరు సరిగా లేదని ఆమె ఆరోపించారు. పోలవరం మండలంలో తాను పనిచేయలేని పరిస్థితి కల్పించారని. ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాను బిజెపిలో ఉండటం వలన తనతో పాటు నమ్ముకున్న వారికి కూడా భవిష్యత్తు ఉండదన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో బిజెపికి రాజీనామా చేయడమే మేలని నిర్ణయం తీసుకున్నట్లు ఆమె ప్రకటించారు. వివరాల్లోకి వెళితే పొత్తులో భాగంగా బిజెపి జనసేన నాయకులు గురువారం నూతన గూడెంలో ఏర్పాటుచేసిన కూటమి సభకు ప్రోటోకాల్ ప్రకారం తనను ఆహ్వానించలేదని అలాగే శుక్రవారం పోలవరం మండలంలో తన ఎంపీటీసీ స్థానం పరిధిలో ప్రచార ర్యాలీ నిర్వహించిన నాయకులు కూడా తనను ఆహ్వానించకుండా అవమానించారని కూటమి పొత్తు అంటూనే తమను కలుపుకోకుండా స్థానిక బిజెపి టీడీపీ జనసేన నాయకులు తనను విస్మరించడం పట్ల ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక బిజెపి నాయకులు తమ పట్ల చులకన భావంతో వ్యవహరించడం తగదన్నారు. తమను ఏ కార్యక్రమాలకి పిలవడం లేదని ఇదే తీరు కొనసాగితే బిజెపికి రాజీనామా చేస్తానని ఆమె అన్నారు. కూటమి నాయకులు టిడిపి జనసేన నాయకులు విస్మరిస్తే చెప్పవలసిన స్థానిక బిజెపి నాయకులు స్పందించకపోవడం కనీసం సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.

# ఆరోగ్యం బాగా లేకున్నా రైతుల కోసం పొలాల వెంట తిరుగుతున్న పోరాటయోధుడు కేసీఆర్





- కళ్ళ ముందే పంటలు ఎండుతున్న నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం
- వచ్చిన కరువు కంటే కాంగ్రెస్ తెచ్చిన కరువే ఎక్కువ
- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 12** కళ్ళ ముందే పంటలు ఎండుతున్న నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ఆరోగ్యం బాగా లేకున్నా రైతుల కోసం పంటల వెంట తిరుగుతున్న పోరాటయోధుడు కేసీఆర్ అని మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. నల్లగొండ పార్లమెంటు. హుజూర్ నగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం హుజూర్నగర్ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే శ్రీ గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి హాజరై. మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పంటలు ఎండిపోయి పెట్టిన పెట్టుబడులు రాక నానా ఇబ్బందులు పడుతున్నారని బి ఆర్ఎస్ హయంలో ఇదే రకంగా కరువు వచ్చిన రైతుల పక్షాన నిలబడి నాగార్జునసాగర్ లో కొద్దిపాటి నీళ్ళు నిల్వ ఉన్న సాగు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా నీటిని అందించామని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడి చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని దానికి మద్దతు బిజెపి ప్రభుత్వం పలుకుతుందని రాష్ట్రంలో రైతుల కొరకు కేసిఆర్ ప్రభుత్వం ఎంతో చేసిందని వంద రోజుల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటి ఊసే లేదని తెలంగాణ హక్కుల కొరకు రైతంగం కొరకు పోరాడే ఏకైక నాయకుడు కేసీఆర్ అని ఇప్పుడు వచ్చిన కరువు కంటే కాంగ్రెస్ తెచ్చిన కరివే ఎక్కువైందని సంక్షేమ పథకాలు అమలు విషయంలో 100 రోజుల్లో అన్ని అమలుపరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ వాటి ఊసే లేదని ఎద్దేవా చేశారు. నల్లగొండ పార్లమెంటు బిఆర్ యస్ పార్టీ అభ్యర్థి కంచెర్ల కృష్ణారెడ్డి గెలుపు కై ప్రతి ఒక్కరు పార్టీ గెలుపు కై కష్టపడి పని చేసి కారు గుర్తుని. అత్యదిక మెజారిటీ తో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే. కంచర్ల భూపాల్ రెడ్డి మాజీ రాజ్యసభ సభ్యుడు. సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు. బడుగుల లింగయ్య యాదవ్. కోదాడ మాజీ ఎమ్మెల్యే. బోల్లంమల్లయ్య యాదవ్. బిఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హుజుర్ నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల. జడ్పిటిసిలు లు ఎంపీపీలు. మున్సిపల్ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు. కౌన్సిలర్లు. మార్కెట్ కమిటీ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు. మండల అధ్యక్షులు. ప్రధానకార్యదర్శులు సర్పంచ్ లు వార్డు సభ్యులు. మహిళా సంఘాలు. యూత్ సంఘాలు. రైతులు. అన్ని వర్గాల ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# తల్లాడ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే రాఘమయి







**ఖమ్మం / తల్లాడ, ఏప్రిల్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** శుక్రవారం తల్లాడ మండలం అంజనాపురం, తెలగవరం గొల్లగూడెం గ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలను వివరించారు. ఇప్పటివరకు మూడు నెలల్లో నాలుగు గ్యారంటీ లు అమలు చేశామన్నారు. ఖమ్మం పార్లమెంటు అభ్యర్థికి సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కుర్నవల్లి రామచంద్రపురం గ్రామాలలో పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. అంజనాపురం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# గుజ్జుల నారపరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు





నీటి పారుదల శాఖ %a% పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 12:** గుజ్జుల నారపరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గ పరిదిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడుగా పనిచేసిన గుజ్జుల నారపరెడ్డి నాచిరకాల మిత్రుడు ఆయన మరణాన్ని జీర్ణించుకోలేనని వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియ చేస్తున్నానని వారి కుటుంబానికి ఎల్లపుడూ మా సహాయ సహకారాలు ఉంటాయని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు.

కాంగ్రెస్ పార్టీ కోసం వారు ఎనలేని సేవలు అందించారని హుజూర్ నగర్ నియోజక వర్గం మంచి మార్గ దర్శకుడైన నాయకున్ని కోల్పోయిందన్నారు. వ్యక్తిగతంగా తనకు సుధీర్ఘ కాలం పరిచయంలో ఎప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేయడం చూశానన్నారు.

వారు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా, నల%%జు

## అనకాపల్లి మండలం, అక్కిరెడ్డిపాలెం పంచాయతీలో రానున్న సార్వత్రిక ఎలక్షన్లో భాగంగా బిజెపి, టిడిపి, జనసేన ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ

గౌరవ సర్పంచ్ సాలాపు శాంతి సూరి అప్పారావు అధ్యక్షతన మరియు టిడిపి, జనసేన నాయకులు ,కార్యకర్తలు ఆధ్వర్యంలో జరిగినది.



**సికె న్యూస్** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి, జనసేన ,టిడిపి ,ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రివర్యులు గౌరవనీయులు కొణతాల రామకృష్ణ గారు, కూటమి ఎంపీ అభ్యర్థి సీ.ఎం. రమేష్ గారు మరియు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ గారు పాల్గొని ప్రసంగించారు. కొణతాల రామకృష్ణ గారు మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీలో ఇబ్బంది పడుతున్న తాగునీటి సమస్య కోసం ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు త్వరితగతిన నిర్మాణం చేసి త్రాగునీటి సమస్యను పూర్తిగా తొలగిస్తామని హామీ ఇచ్చారు .అలాగే వైసిపి నాయకులు, కార్యకర్తలు చేసినటువంటి దుర్మార్గాలను, ఆక్రమణలు గురించి ఎండగట్టారు.

ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గారు మాట్లాడుతూ కేంద్ర గవర్నమెంట్ చేపడుతున్న స్కీముల ద్వారా వచ్చే ప్రతి పథకాన్ని కూడా ప్రతి పేదవాడికి అందేటట్లుగా చర్య తీసుకుంటామని అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "జలజీవన్" మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే గౌరవ పీలా గోవింద సత్యనారాయణ గారు మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో ఎదుర్కొన్నటువంటి సమస్యలు, పోరాటాలు గురించి వివరిస్తూ స్థానికంగా ఏర్పాటు చేసినటువంటి తారకరామా కాలనీ జడ్పీ హైస్కూల్ గురించి రేపు ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ఈ స్కూలుకి కాంపౌండ్ వాల్ మరియు నూతన బిల్డింగులు నిర్మాణం చేపట్టడానికి మొట్టమొదటిగా జడ్పీ హైస్కూల్ నందు ఎంపీ మరియు ఎమ్మెల్యే అభ్యర్థులైనటువంటి సీఎం రమేష్ గారు మరియు కొణతాల రామకృష్ణ గారి చేతుల మీదుగా శంకుస్థాపన జయించి పనులు వేగంగా జరిగేటట్టు చేసి జిల్లా పరిషత్ హై స్కూలు తో పాటుగా జూనియర్ కళాశాలను కూడా ఏర్పాటుచేసి ఈ ప్రాంత పిల్లలకు ఉన్నత విద్యకు చేరువచేసి మంచి ఉపాధి కలిగేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సీరంశెట్టి పైడిరాజు ,టిడిపి నాయకులు అక్కిరెడ్డి రమణ బాబు, బొండా నూకరాజు, వరద కృష్ణ , కాశీ వరహాలు, జనసేన నాయకులు పిన్నమరాజు శివాజీ, కోరుకొండ గోవిందా ,సాలాపు రాజు, తిర్రి అర్జున , అక్కిరెడ్డి గౌరీ శేఖర్, బిజెపి ,టిడిపి , జనసేన కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వికసించిన విద్యా కుసుమాలు

**సికె న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024 ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాలలో మొదటి సంవత్సరం హెచ్ ఈసి, సీఈసీ, బైపిసి లో 3.84% ఉత్తీర్ణతతో రెండవ సంవత్సరం హెచ్ ఈసీ, సీఈసీ, బైపిసి 22.85 శాతం ఫలితాలు రావడం జరిగిందనీ కళాశాల ప్రిన్సిపాల్ పి రాజు ఓ ప్రకటనలో తెలిపారు ఈ పరీక్షా ఫలితాలలో ప్రథమ స్థానంలో బైపీసీ బీసీ కాలనీకు చెందిన విద్యార్థి పి మేఘన749, ద్వితీయ స్థానంలో బైపీసీలో రాజుపేట కాలనీకి చెందిన విద్యార్థిని ఎన్, సౌమ్యశ్రీ 748,తృతీయ స్థానంలోబీసీ కాలనీకి చెందిన పి నాగలక్ష్మి 741 మార్కులతో ఉత్తీర్ణ సాధించడం జరిగిందన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో అనపర్తి జిబిఆర్ విజయ దుందుభి



**అనపర్తి, ఏప్రిల్ 12, గోదావరి విలేకరి :** రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో అనపర్తి జిబిఆర్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. జిబిఆర్ విద్యార్థులు అన్ని గ్రూపుల్లోనూ అత్యధిక మార్కులు సాధించి రికార్డ్ నమోదు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పీఆర్ఎల్ స్వామి తెలియజేశారు. జిబిఆర్ విద్యార్థులు జూనియర్ – సీనియర్ విభాగాల్లోనూ అదే ప్రభంజనాన్ని కొనసాగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో సత్తి నాగశ్రీ 986 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకుంది. రాచమల్లు పూజిత నాగ శశిర 985 మార్కులు, వివిఆర్ఎల్ దత్త 984 మార్కులు, పెనుగొండ యోగిత, నాయుడు సేస్వర్ 978 మార్కులు సాధించారు. బైపిసి గ్రూపులో కుక్కల హర్ష సత్య ప్రియ 984 మార్కులు, నీలపాల కృష్ణవేణి 982 మార్కులు, సత్తి తేజా సుస్మితా రెడ్డి 979 మార్కులు సాధించడం జరిగింది. సీఈసీ గ్రూపులో అడపా వివి సత్యనారాయణ 948 మార్కులు ఏరు బండి తేజశ్రీ 929 మార్కులు మాచినవర్దుల ఎస్ఎస్ విద్య 916 మార్కులు వ్యార్ల సౌమ్య 897 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ స్వామి తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో పడాల మేఘన లక్ష్మీ సాయి 465 మార్కులు పితాని నాగ విష్ణు వర్ధిని 464 మార్కులు కేతమల్ల వీర చాణిక్య 462 మార్కులు బుర్ర వంశీకృష్ణ 462 మార్కులు పోతంశెట్టి హర్షిత 462 మార్కులు సత్తి విజయశ్రీ 461 మార్కులు వానపల్లి మణికంఠ, బత్తిన మౌళి గణేష్, తెల్లాకుల మహాలక్ష్మి 460 మార్కులు సాధించగా బైపిసి గ్రూపులో సబ్బెళ్ళ నాగ శ్రీలక్ష్మి 43 మార్కులు మల్లిడి భవ్య మాధురి 432 మార్కులు చంద్రమల్ల ప్రియాంక 430 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో తేతలి లీలా స్రవంతి 474 మార్కులు సవరపు అనూష 467 మార్కులు ఆచంట మీనాక్షి 446 మార్కులు సత్యం శెట్టి లక్ష్మీ దుర్గ 442 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ పి ఆర్ ఎల్ స్వామి వెల్లడించారు. ఈ సందర్భంగా విజేతలను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అభినందించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, విరి విజయానికి కృషి చేసిన ప్రిన్సిపాల్ స్వామితో పాటు బోధనా సిబ్బందిని విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), పాలకవర్గ సభ్యులు గొలుగూరి రామారెడ్డి, జిబిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపిల్ డాక్టర్ ఎన్. పి.అబ్బాయిరెడ్డి, పీజీ కోర్సులు డైరెక్టర్ బి. రత్నారెడ్డి, జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ గొలుగూరి జగన్నాథరెడ్డి తదితరులు అభినందించారు.రు.